


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | బుధవారం 24-05-2023 | సంపుటి : 04 | సంచిక : 233 | పేజీలు : 4 | వెల : రూ 3-00

## మనదంతా వసుదైక కుటుంబ నినాదం

**ఒకే భూమి..ఒకటే ఆరోగ్యంతో ముందుకు సాగాం**
**ప్రపంచానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారత్‌ది**
**బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ పురోగతి**
**భారత్‌లోని ఫిన్‌టెక్ విప్లవాన్ని ప్రపంచమంతా చూస్తోంది**
**ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ**



సిడ్నీ,మే23: ప్రజాస్వా మ్యానికి భారత్ తల్లి లాంటిదని, ప్రపంచ మేలు కోసం కూడా భారత్ కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు. 'వసుదైక కుటుంబం' అన్నది భారత్ నినాదమని, మొత్తం ప్రపంచాన్ని ఒక కుటుంబంలా చూస్తున్నామని స్పష్టం చేశారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో 150 దేశాలకు వ్యాక్సిన్లు అందజేయడం గర్వంగా ఉందని మోదీ అన్నారు. పాల ఉత్పత్తిలో భారత్ నెం.1 గా విస్తరించి ఉందని, ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత బలపడిందన్నారు. గత 9 ఏళ్లలో 500 మిలియన్ బ్యాంక్ ఖాతాలు తెరిచామన్న మోదీ..భారత్‌లో నైపుణ్యానికి కొదవలేదన్నారు. భారత్‌లోని ఫిన్‌టెక్ విప్లవాన్ని ప్రపంచమంతా చూస్తోందని ప్రవాస భారతీయులకు వివరించా రు. ఒకటే భూమి.. ఒకటే ఆరోగ్యం నినాదంతో ప్రపంచం మొత్తానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానిదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచ ంలో ఎక్కడ ఆపద ఉన్నా..భారత దేశం స్పందిస్తుంద న్నారు. కరోనా సమయంలో ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ తయారీ ఇండియా లోనే జరిగిందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉ ందని.. అందులో భాగంగానే సౌర విద్యుత్ తయారీ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ. .పర్యావరణాన్ని రక్షిస్తుందని వెల్లడించారు. భారత్‌ను అన్ని రంగా ల్లో అభివృద్ధి చెందిన దేశంగా మార్చటం.. తన లక్ష్యం, కలగా చెప్పారు. కామన్ వెల్త్, కర్రీ, క్రికెట్ అనేవి (మిగతా 2లో )

## నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం..




అమరావతి: ఈ నెల 27న న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సమావేశానికి హాజరుకానున్నారు. వికాస్ భారత్ ఏ 2047, ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాలు–పెట్టుబడులు, వ్యాపార వర్గాలకు సులభతరమైన విధానాలు, మహిళాసాధికారత, ఆరోగ్యం మరియు పౌష్టికాహారం, నైపుణ్యాభివృద్ధి, గతి శక్తి ఏరియా డెవలప్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పై నీతిఆయోగ్ పాలక మండలి చర్చించనుంది. ఈ సందర్భంగా గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న అంశాలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. నీతి ఆయోగ్ సమావేశంలో వివిధ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించడంతోపాటు, కేంద్రం నుంచి సహాయాన్ని రాష్ట్రం కోరనుంది. కీలక రంగాలకు సంబంధించి కొన్ని సూచనలను కూడా చేయనుంది. ఇక సమీక్ష సందర్భంగా నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలిచ్చారు. ఆరోగ్యం, పౌష్టికాహారం రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చరిత్రాత్మక మార్పులను నీతి

**సీఎం జగన్ కీలక ఆదేశాలు**

ఆయోగ్ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం వివరించనుంది. ఫ్యామిలీ డాక్టర్, ఎన్‌సీడీఎస్‌ల నియంత్రణ, ఆరోగ్యశ్రీ, ఆస్పత్రుల్లో నాడు–నేడు, తల్లులు, పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ, ఆస్పత్రుల్లో సరిపడా సిబ్బంది నియామకం.. తదితర అంశాలను వివరించనుంది. 104 వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం వివరించనుంది. పీహెచ్‌సీలు, విలేజ్ క్లినిక్ల్ మధ్య అనుసంధానం ద్వారా కార్యక్రమం ఎలా విజయవంతంగా సాగుతుందో రాష్ట్ర ప్రభుత్వం వివరించనుంది. ఇదే సమయంలో అధికారులకు సీఎం.. కీలక అదేశాలు ఇచ్చారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో హైపర్ టెన్షన్, డయాబెటిస్, రెండూ ఉన్న వారిపైన ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం.. వీరికి వైద్యం అందించడం, ఫాలో అప్ చేయడం అన్నది చాలా ముఖ్యమని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న బోధనాసుపత్రులు, కొత్తగా నిర్మించనున్న బోధనాసుపత్రుల్లోనూ తప్పనిసరిగా క్యాన్సర్‌కు సంబంధించిన ల్యాబ్‌లు, కాథ్ ల్యాబ్స్ తప్పనిసరిగా పెట్టాలన్న సీఎం.. ఈ మేరకు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య డేటా సమ్మిళితం చేసే అంశంపై సమావేశంలో చర్చ జరిగింది. మహిళా శిశుసంక్షేమశాఖ, వైద్య–ఆరోగ్యశాఖ, విద్యాశాఖ ఈ మూడు విభాగాలు కలిసి డేటాను సమ్మిళితం చేయాలన్న సీఎం.. తల్లి గర్భం దాల్చి, కాన్పు పూర్తి అయిన తర్వాత శిశువుకు ఆధార్ నెంబరు కేటాయింపు జరిగేలా చూడాలన్నారు. ఆ తర్వాత పిల్లలకు పౌష్టికాహారం అందించడం దగ్గర నుంచి, అంగన్వాడీల్లో చేరిక, తర్వాత స్కూల్లో చేరిక వ్యాక్సినేషన్, చదువులు తదితర అంశాలన్నింటినీ కూడా ట్రాక్ చేయడం కూడా సులభతరం అవుతుందని సీఎం పేర్కొన్నారు. మహిళా సాధికారిత కోసం చేపట్టిన కార్యక్రమాలను, బహుళజాతి కంపెనీలతో కలిసి చేసిన చేయూత పథకాన్ని ఏపీ ప్రభుత్వం వివరించనుంది. ఆయా కుటుంబాల్లో జీవన ప్రమాణాలు పెరిగేందుకు ఏ రకంగా పథకం ఉపయోగపడిందో, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు ఎలా తోడ్పాటు నందించిందో, మహిళా సాధికారిత దిశలో చేయతతో పాటు, ఆసరా, (మిగతా 2లో )

## సుప్రీం కోర్టులో అవినాష్ రెడ్డికి మరోసారి చుక్కెదురు




అమరావతి : కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి సుప్రీం కోర్టులో మరోసారి చుక్కెదురయ్యింది. సీబీఐ విచారణ నుంచి వినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. సీబీఐ అరెస్టు, విచారణ నుంచి మినహాయింపు ఇవ్వలేమని స్పష్టం చేసింది. అంతేగాకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది .అయితే అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఈనెల 25న విచారించాలని తెలం గాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌కు ఆదేశాలు జారీ చేసింది . అన్ని పక్షాలు హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు వాదనలు వినిపించాలని పేర్కొంది. ముందస్తు బెయిల్‌పై హైకోర్టు అదేరోజు నిర్ణయం చెప్పాలని ఆదేశించింది . ఏప్రిల్ 24 తర్వాత ఎన్నిసార్లు సీబీఐ విచారణకు వెళ్లారని అవినాష్ న్యాయవాదులను ప్రశ్నించింది. సుప్రీం ఉత్తర్వుల తర్వాత మూడుసార్లు సమన్లు ఇవ్వగా ఒక్కసారి కూడా సీబీఐ విచారణకు వెళ్లలేదని ప్రతివాది సునీత లాయర్ లూథ్రా కోర్టు దృష్టికి తీసుకువ చ్చారు. అయితే సీబీఐ అధికారులు అరెస్టుకు వెళితే నానా హంగామా చేశారని వెల్లడించారు. దీంతో అవినాష్ తరుపు న్యాయవాది సునీత లాయర్ జోక్యంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రతి పిటిషన్‌లోనూ జోక్యం చేసుకుంటున్నారని వాధించగా ఎందుకు అంత అసహనం వ్యక్తం చేస్తున్నారని కోర్టు అవినాష్ లాయర్‌ను ప్రశ్నించగా అందుకు ఆయన కోర్టుకు క్షమాపణలు తెలిపారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందారెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మరికొని అనుమానాలు ఉ న్నాయని సీబీఐ కార్యాలయానికి రావాలని ఇటీవల ఆయనకు సీబీఐ పలుమార్లు నోటీసులు అందజేసింది.

## నాలుగేళ్లుగా ప్రజారంజక పాలన

**ప్రజలకు ఇచ్చి హామీలను 98శాతం పూర్తి చేశాం**
**జగన్ పాలన చూసి కడుపుమంటతో విపక్షాలు**
**అవినాశ్ విషయంలో అనవసర కథనాలు**
**నాలుగేళ్ల పాలనపై మీడియాతో సజ్జల**



అమరావతి,మే23 : ప్రజలకు తాము ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేశామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అభివృద్ధిని ప్రజలకు చూపామని అన్నారు. అభివృద్ధి అంటే నాలుగు ఫ్యాక్టరీలు పెట్టడం కాదని స్పష్టం చేశారు. వైఎస్ఆర్‌సీపీ ఘన విజయం సాధించి నాలుగేళ్లు అయిన సందర్భంగా సజ్జల రామకృ ష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ పాలనను చూసి విప క్షాలు కడుపుమంటతో రగిలిపోతు న్నాయని విమర్శించారు. అర్హులం దరికీ సంక్షేమపథకాలు అందిస్తున్నా మన్నారు. తమ ప్రభుత్వంపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏపీ పాలనను మెచ్చుకు ంటు న్నాయని ఆయన గుర్తు చేశారు. మే 30 న జగన్ ప్రమాణం చేశారన్నారు. మేనిఫె స్టోను 98.5 శాతం అమలు చేశారన్నారు. ఈ నాలుగు ఏళ్లలో ఈ రాష్ట్రంలో జగన్ మంచి పాలనను అందచేశారన్నారు. ఒక పక్క పాలన వికేంద్రకరణకు సైతం కృషి చేశారన్నారు. అవినీతికి వ్యతరేకంగా పేదలకు అనుకూలంగా పాలన సాగుతోందన్నారు. 4 ఏళ్ల లో 4 పోర్ట్‌లను అభివృద్ధి చేశారన్నారు. డెవలప్ మెంట్ అంటే చిన్న ఫ్యాక్టరీలు 4, 5 పెట్టడం గొప్ప కాదని సజ్జల తెలిపారు. పాలన వికేంద్రీకరణ ద్వారా 3 రాజధానులతో కోర్టు వివాదాలు దాటితే ఆదర్శమైన పాలన ప్రారంభం అవుతుందన్నారు. 2019 కన్నా మించిన విజయం ప్రజలు రానున్న రోజుల్లో అందించాలని కోరారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో ఓ వర్గం మీడియా తప్పుడు ప్రచారం చేస్తుందని సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. తల్లి ఆరోగ్యం బాగా లేకపోతే నాటకాలు అంటూ ప్రచారం చేస్తారా అని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇప్పటికే ఆరు దఫాలు సీబీఐ విచారణకు హాజరయ్యారన్నారు. సీబీఐకి సహకరిస్తున్నారన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో అవవసర కథనాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఓ వర్గం మీడియాపై మండిపడ్డారు. అవినాష్ రెడ్డి విషయంలో కూడా రోత రాతలు రాస్తున్నారని ఆయన విమర్శించారు. అవినాష్ రెడ్డి అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు. అవినాష్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సీబీఐ, రాష్ట్ర పోలీస్‌లను అవినాష్ అరెస్ట్ కోసం సాయం చేయమని అడిగారా? అని ప్రశ్నించగా అది డిపార్ట్‌మెంట్ల మధ్య జరుగుతుందనేది మనకు ఎలా తెలుస్తుంది? అవినాష్ టైం అడిగాడు ఇస్తే ఏమవుతుంది? టైం తీసుకొని అప్పటికి రాకపోతే అరెస్ట్ చేస్తారు.

## ఎపికి మరో 2వేల కోట్ల అప్పు

**సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ఆర్‌బిఐ రుణం**

అమరావతి,మే23: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆర్బీఐమరో రెండు వేల కోట్ల రూపాయల అప్పు ఇచ్చింది. మంగళవారం సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ప్రభుత్వం రూ. రెండు వేల కోట్ల రుణం తెచ్చింది. రూ. వెయ్యి కోట్లు 11 సంవత్సరాలకు 7.36 శాతం వడ్డీ, మరో వెయ్యి కోట్లు 15 సంవత్సరాలకు 7.30 శాతం వడ్డీకి రుణం తీసుకుంది. కాగా ఈ ఏడాది ఎఫ్ఆర్‌బీఎంలో జగన్ ప్రభుత్వం రూ. 13 వేల 500 కోట్లు అప్పు చేసింది. ఇంకా మిగిలింది రూ. 17 వేల 500 కోట్లే... ఈ లోపు ఆర్థికలోటు కింద ఏపీ ప్రభుత్వానికి కేంద్రం రూ. 10 వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. 2014–2019 వరకూ టీడీపీ ప్రభుత్వం ఆర్థికలోటు విడుదల చేయాలన్నా అవసరం లేదని కేంద్రం పిడివాదన వినిపించింది. తాజాగా రెవెన్యూ లోటు కింద నిధులు విడుదల చేయడంతో అప్పుడు మాట్లాడిన బీజేపీ నేతలపై టీడీపీ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

**టిడిపి హామీలకు కట్టుబడి పనిచేస్తుంది**
**పాదయాత్రలో లోకేశ్‌ను కలిసిన న్యాయవాదులు**
**టిడిపి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని లోకేశ్ హామీ**

నంద్యాల,మే23(:తెలుగుదేశం పార్టీకి న్యాయవాదులు, న్యాయవ్యవస్థపై అపారమైన గౌరవమర్యాదలు ఉన్నాయని యువనేత లోకేశ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిరి సుప్రీం కోర్టులో ఒకమాట, బయట మరొకమాట చెప్పమన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుచేసి తీరుతామని హామీ ఇచ్చారు. తమకు వ్యతిరేకంగా తీర్పులిచ్చిన న్యాయమూర్తులపై ప్రభుత్వంలో కీలకస్థానాల్లో ఉన్నవారే సోషల్ మీడియాలో విషం చిమ్మడం దారుణమన్నారు. రాష్ట్ర హైకోర్టులో కనీసం కప్పు కాఫీ దొరకడం లేదని ఒక న్యాయమూర్తి వ్యాఖ్యానించడం ప్రభుత్వానికి ఈ వ్యవస్థపై ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతోందన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులపై అమర్యాదగా ప్రవర్తించిన వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. టీడీపీ నేత నారా లోకేష్‌ను ఆళ్లగడ్డ న్యాయవాదులు కలిశారు. ఆళ్లగడ్డలో శివారు క్యాంప్ సైట్‌లో న్యాయవాదులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుచేయాలన్నారు.

## అవినాష్‌రెడ్డి సీబీఐ విచారణపై ఎల్లో మీడియాకు అత్యుత్సాహమెందుకు?



అమరావతి: అవినాష్‌రెడ్డి సీబీఐ విచారణపై ఎల్లో మీడియాకు అత్యుత్సాహమెందుకు అని మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు ప్రభుత్వం జీవో 176 తీసుకొచ్చింది. ఏపీ ప్రభుత్వం అనుమతి లేకుండా సీబీఐ రాష్ట్రంలోకి రాకూడదని చంద్రబాబు జీవో తెచ్చారని గుర్తు చేశారు."ఇవాళ అవినాష్ రెడ్డి గురించి ఎల్లో మీడియా ఇష్టానుసారం రాస్తోంది. మనోడు ఉంటే ఒకలా .. లేకుంటే మరోలా రాయడం ఎల్లో మీడియా పని. గుండెజబ్బు వచ్చిన తల్లి కోసం ఎంపీ అవినాష్ రెడ్డి వెసులుబాటు అడిగారు. తల్లికి అనారోగ్యంగా ఉంటే అవినాష్ వెళ్లకూడదా. పిలిచిన ప్రతిసారీ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు హాజరయ్యారు. అవినాష్ రెడ్డి ఎక్కడికైనా పారిపోయాడా?. మీరు మోదీతో తగాదా పెట్టుకుంటే రాష్ట్రంలోకి సీబీఐ రాకూడదు. చంద్రబాబు ఎందుకు బెయిల్ తెచ్చుకున్నారు. చంద్రబాబు ఎన్నిసార్లైనా బెయిల్ తెచుకోవచ్చా?. ఏ రోజైనా సీబీఐ విచారణకు వెళ్లారా . చాలా దారుణంగా దుష్ప్రచారం చేస్తున్నారు" అని పేర్ని నాని మండిపడ్డారు. తల్లికి సీరియస్‌గా ఉంటే ఇష్టమొచ్చిన ప్రచారం చేస్తున్నారు. ముందస్తు బెయిల్ పిటిషన్ వేస్తే కూడా తప్పేనా?. చంద్రబాబు అన్నం తిని బతికేకన్నా బెయిల్ మీద బతుకుతుంటారు. మీకు కనీసం మానవత్వం కూడా లేదు. జగన్‌ను చూస్తే వీళ్లకు కడుపు మంట. మచిలీపట్నం సభపై తప్పుడు వార్తలు రాశారు. సీఎం జగన్ ప్రసంగం వినకుండా వెళ్లిపోయారంటూ తప్పుడు రాతలు రాశారు. సీఎం జగన్ ప్రసంగం అందరూ శ్రద్ధగా విన్నారు. చంద్రబాబు సభలకు జనం రావడం లేదన్న వార్తలు వేశారాకుర్చీలకు స్పీచ్ ఇచ్చిన ఘనుడు చంద్రబా బు. జనం లేకుంటే జనం అద్భుతంగా వచ్చారంటూ రాస్తారు. సీఎం జగన్ సభకు జనం వస్తే మాత్రం తప్పుడు రాతలు రాస్తారు. చంద్రబాబు కోసం ఎంతకైనా బరితెగిం చేందుకు ఎల్లో మీడియా రెడీ" అని పేర్ని నాని దుయ్యబట్టారు."ఏం చెప్పినా, ఏం రాసినా జనం నమ్మేస్తారని రామోజీ అనుకుంటున్నారు. చంద్రబాబుకు మేలు జరిగేందుకు జగన్ మీద విషం చిమ్ముతున్నారు. ప్రజలకు అన్ని విషయాలు తెలుసు. కేంద్రం ఇచ్చిన నిధులపై ఇష్టమొచ్చిన కథనాలు రాస్తున్నారు" అంటూ పేర్ని నాని మండిపడ్డారు.

# సంపాదకీయం

బుధవారం 24-05-2023

## విద్యా విధానంతోనే ముందడుగు

దేశంలో జాతీయ స్థాయిలో ఎన్‌సి ఆర్‌టి, రాష్ట్ర స్థాయి లో ఎస్‌సిఆర్‌టి ఉన్నాయి. విద్యార్థుల స్థాయిని బట్టి, వారి తరగతిని బట్టి సబ్జెక్టు లో అనుభవం కలిగిన, నిష్ణాతులైన వారి చేత పాఠ్య పుస్తకాలను రూపొందించి జాతీయ స్థాయిలో ఎన్‌సిఆర్‌టి, రాష్ట్ర స్థాయిలో ఎస్‌సిఆర్‌టి పుస్తకాలను ఒకటి నుండి 10వ తరగతి వరకు అమలు చేయాలనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. కొన్ని పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా పాఠశాల స్థాయిలో పుస్తకాలను రూపొందించి తమ స్వీయ ఎజెండా అమ లు చేస్తున్నారు. 10వ తరగతిలో పబ్లిక్ ఎగ్జామ్స్ ఉన్నందున అనేక ప్రైవేటు పాఠశాలలు పాఠ్యపుస్తకాలను చదివించకుండా కేవలం ప్రశ్న జవాబులను మాత్రమే చదివిస్తూ విద్యార్థులకు మంచి గ్రేడింగ్ రావడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులకు మార్కులు, గ్రేడింగ్ విధానంపై మాత్రమే దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని విద్యా విధానంలో వివిధ మేనేజ్‌మెంట్లు ఉండడం వల్ల విద్యా విధానం గందరగోళంగా మారుతున్నది. దేశ వ్యాప్తంగా కామన్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. దేశ వ్యాప్తంగా ఒకేసారి పరీక్షలు నిర్వహించడం, ఒకేసారి ఫలితాలు ప్రకటించడం, ఒకేసారి ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుత విద్యా విధానంలో ప్రభుత్వ, పంచాయతీరాజ్, మున్సిపల్, ఎయిడెడ్, కార్పొరేట్, మైనారిటీస్, మోడల్ స్కూల్, పబ్లిక్ స్కూల్‌లు, నవోదయ స్కూళ్ళు, కేంద్రీయ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఎస్‌సి గురుకులాలు, ఎస్‌టి గురుకులాలు, బిసి గురుకులాలు, తెలంగాణ రాష్ట్ర గురుకులాలు, స్పోర్ట్ స్కూల్‌లు, మిలిట్రీ స్కూల్, సైనిక్ స్కూల్‌లు, ప్రైవేటు స్కూల్‌లు, అనేకం ఉన్నాయి. భారతీయ విద్యా విధానంలో త్రి భాషా సూత్రాన్ని అమలు చేస్తున్నారు. ప్రథమ భాషగా మాతృభాష, ద్వితీయ భాషగా హిందీ, తృతీయ భాషగా ఇంగ్లీష్ అనేక పాఠశాలల్లో త్రి భాషా సూత్రం పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాతృభాష తెలుగును తప్పని సరిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసింది. 10వ తరగతి వరకు తెలుగును తప్పని సరిగా అభ్యసించాలనే నియమ నిబంధనలు రూపొందించినది. అనేక పాఠశాలల్లో ప్రభుత్వ ఉత్తర్వులను ఏమాత్రం ఖాతరు చేయకుండా 10వ తరగతి వరకు తెలుగు చదవకుండానే పదవ తరగతి పూర్తి చేస్తున్నారు. తెలుగుకు బదులుగా సంస్కృతం, రష్యన్, ఫ్రెంచ్, చైనీస్ మిగతా భాషలను చదువుతున్నారు. తెలుగు రాష్ట్రాలలో 10వ తరగతి వరకు తెలుగు భాషను అమలు చేయని పాఠశాలలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉ ంది. అధికారుల నిర్లక్ష్యం, నిర్లిప్త ధోరణి, అవినీతి వలన ప్రైవేటు పాఠశాలల్లో ఆడిందే ఆటగా మారింది. జాతీయ స్థాయిలో ఎన్‌సిఆర్‌టి, రాష్ట్ర స్థాయిలో ఎస్‌సిఆర్‌టి ఉన్నాయి. విద్యార్థుల స్థాయిని బట్టి, వారి తరగతిని బట్టి సబ్జెక్టులో అనుభవం కలిగిన, నిష్ణాతులైన వారి చేత పాఠ్య పుస్తకాలను రూపొందించి జాతీయ స్థాయిలో ఎన్‌సిఆర్‌టి, రాష్ట్ర స్థాయిలో ఎస్‌సిఆర్‌టి పుస్తకాలను ఒకటి నుండి 10వ తరగతి వరకు అమలు చేయాలనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. కొన్ని పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా పాఠశాల స్థాయిలో పుస్తకాలను రూపొందించి తమ స్వీయ ఎజెండా అమలు చేస్తున్నారు. 10వ తరగతిలో పబ్లిక్ ఎగ్జామ్స్ ఉన్నందున అనేక ప్రైవేటు పాఠశాలలు పాఠ్యపుస్తకాలను చదివించకుండా కేవలం ప్రశ్న జవాబులను మాత్రమే చదివిస్తూ విద్యార్థులకు మంచి గ్రేడింగ్ రావడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులకు మార్కులు, గ్రేడింగ్ విధానంపై మాత్రమే దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. విద్యార్థుల మానసిక, భౌతిక విషయాలపై దృష్టిని కేంద్రీకరించడం లేదు. 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ తరువాత ఇంటర్మీడియట్, ఆ తర్వాత జరగనున్న ఐఐటి కోసం 3, 4వ తరగతి నుండే ఐఐటి బోధన పేరిట విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు.పబ్లిక్ స్కూళ్లలో, ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి సంవత్సరం ఫీజులను తమకు ఇష్టానుసారం పెంచుకుంటుపోతున్నాయి. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఫీజుల భారం ఎక్కువగా ఉంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాఠశాలల్లో ఫీజులను ఖరారు చేసింది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా అధిక మొత్తాల్లో ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు. విద్య వ్యాపార సంస్థగా మారింది. జాతీయలో, రాష్ట్ర స్థాయిల్లో అధికారులు పిల్లలు, నాయకుల పిల్లలు, పేద, మధ్య తరగతి ప్రజల పిల్లలు చదవడానికి కామన్ విద్యా విధానంను అమలు చేయాలి. జాతీయ స్థాయిలో కేంద్ర కేబినెట్ 2023–24 విద్యా సంవత్సరానికి ఆమోదించిన 1+5+ 3+4 విద్యా విధానం అన్ని పాఠశాలల్లో అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ టీచర్‌లు, ఎయిడెడ్ టీచర్లు, ప్రైవేటు టీచర్‌లు, విద్యా వాలంటీర్లు, కాంట్రాక్టు టీచర్లు, గురుకుల పాఠశాలల టీచర్లు, మోడల్ స్కూల్ టీచర్‌లు అంటూ వేరువేరు పేర్లతో పిలుస్తున్నారు. ఉపాధ్యాయుల కనీస సమస్యలను పరిష్కరించడం లేదు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, సర్వీస్ నిబంధనలు సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా సంబంధిత అధికారులు జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కామన్ విద్యా విధానంపై దృష్టిని కేంద్రీకరించి విద్యా వ్యాపారంను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మనదంతా వసుదైక కుటుంబ నినాదం

మెదటిపేజీ తరువాయి...

భారత్ ఆస్ట్రేలియా దేశాలను కలుపుతున్నాయని.. ఎనర్జీ, ఎకాన మీ, ఎడ్యుకేషన్ అనేది కూడా రెండు దేశాలను ఏకం చేస్తున్నాయని వివరించారు. భారత్, ఆస్ట్రేలియా దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని.. ఇది రెండు దేశాల అభివృద్ధికి ఎంతో ఉపయో గంగా ఉంటుందన్నారు. ప్రపంచం లోని ఏ దేశం అయినా ఆపదలో ఉందీ అంటే మొదటగా స్పందించేది భారత్ మాత్రమేనన్నారాయన. అందుకే భారత్ ను విశ్వగురుగా గుర్తిస్తున్నారని స్పష్టం చేశారు త్వరలో బ్రిస్బేన్‌లో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. భారత్–ఆస్ట్రేలియామధ్య విమాన సర్వీసులు కూడా పెంచుతామన్నారు. గత పదేళ్లలో భారత్ సాధించిన పురోగతి, భారతదేశ గొప్పదనాన్ని మోదీ ప్రవాసులకు వివరించారు. భారత ఆర్థికవ్యవస్థ వేగంగా ఎదుగుతోందని, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని అంతా కోరుకుంటున్నారని ప్రధాని మోదీ తెలిపారు.వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ మనదన్నారు. పాల ఉత్పత్తిలోనే భారత్ ప్రపంచంలో అగ్రగామిగా ఉ ందని మోదీ గుర్తు చేశారు. నైపుణ్యానికి భారత్‌లో కొదువలేదన్నారు. ఇంటర్నెట్ వినియోగం లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. మొబైల్ తయారీలోనూ భారత్ ది రెండో స్థానం అన్నారు. అనేక వ్యవసాయ ఉత్పత్తుల్లోనూ భారత్ రెండో స్థానంలో ఉందని గుర్తు చేశారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థను ప్రపంచం అంతా ప్రశంసిస్తోద్నారు. భారత్ లోని ఫిన్ టెక్ విప్లవాన్ని ప్రపంచం మొత్తం చూస్తోందని మోదీ గుర్తు చేశారు. గడచిన 9ఏళ్లలో మిలియన్ల కొద్ది బ్యాంకు ఖాతాలను తెరిచామన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేశామని ప్రవాస భారతీయులకు గుర్తు చేశారు.భారత్‌లో ఫిన్ టెక్ విప్లవం వల్ల డైరక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ ఫర్ సాధ్యమయిందన్నారు. 2014లో తాను సిడ్నీ వచ్చినపుడు ఓ భారత ప్రధాని కోసం మీరు 28 ఏళ్లు వేచి ఉండాల్సిన అవసరం లేదని వాగ్దానం చేశానన్నారు. దానికి తగ్గట్లాగనే ఇక్కడ తాను మరోసారి సిడ్నీలో ఉన్నాను అని అని ప్రధాన మంత్రిగుర్తు చేసుకున్నారు. సమీర్ పాండేను పర్రమట్ట లార్డ్ మేయర్ గా ఎన్నుకున్న విషయాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు.హారిస్ పార్క్ పేరును లిటిల్ ఇండియాగా మార్చినందుకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు భారత్–ఆస్ట్రేలియా సంబంధాలను కామన్వెల్త్, క్రికెట్, కర్రీ అనే 3సీ ద్వారా నిర్వచించామని మోదీ గుర్తు చేశారు. ఆ తర్వాత కొందరు దీనిని 3డీ–డెమోక్రసీ, డయాస్పోరా లేదా దోస్తీ అని నిర్వచించారని చెప్పారు. ఎనర్జీ, ఎకానమీ, ఎడ్యుకేషన్ అనే 3ఈ తో సంబంధం ఉందని కొందరు అంటున్నారు. కేవలం దౌత్య సంబంధాల కారణంగానే భారత్, ఆస్ట్రేలియాల మధ్య పరస్పర విశ్వాసం, పరస్పర గౌరవం అభివృద్ధి చెందలేదని ..అసలు కారణం, నిజమైన శక్తి – ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారతీయులందరూ’ అని మోదీ వ్యాఖ్యానించినప్పుడు ఆడిటోరియం చప్పట్లదో దద్దరిల్లిపోయింది. మన జీవన శైలి భిన్నంగా ఉండవచ్చునని, కానీ ఇప్పుడు యోగా కూడా మనల్ని కలుపుతోందని ప్రధాని అన్నారు. క్రికెట్ కారణంగా చాలా కాలంగా కనెక్ట్ అయ్యాం. కానీ ఇప్పుడు టెన్నిస్, సినిమాలు కూడా మనల్ని కనెక్ట్ చేస్తున్నాయి. మేము వివిధ పద్ధతుల్లో ఆహారాన్ని తయారు చేయవచ్చు, కానీ మాస్టర్ చెఫ్ ఇప్పుడు మమ్మల్ని కలుపుతోందని టీవీ కార్యక్రమం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఒకటే భూమి.. ఒకటే ఆరోగ్యం నినాదంతో ప్రపంచం మొత్తానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానిదే అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ప్రపంచంలో ఎక్కడ ఆపద ఉన్నా..భారతదేశం స్పందిస్తుందన్నారు. కరోనా సమయంలో ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ తయారీ ఇండియాలోనే జరిగిందని స్పష్టం చేశారు.పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉందని.. అందులో భాగంగానే సౌర విద్యుత్ తయారీ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ.. పర్యావరణాన్ని రక్షిస్తుందని వెల్లడించారాయన. భారత్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా మార్చటం.. తన లక్ష్యం, కలగా ప్రవాస భారతీయులకు వివరించారు.

## నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం..

మెదటిపేజీ తరువాయి...

సున్నా వడ్డీ రుణాల పాత్రను రాష్ట ప్రభుత్వం వివరించనుంది. దిశ కింద చేపట్టిన కార్యక్రమాలనూ వివరించడంతో పాటు, దాదాపు 30వేలకుపైగా ఇంటర్‌వెన్షన్స్ జరిగిన విషయాన్ని హైలెట్ చేయనుంది.స్కిల్ డెవలప్‌మెంట్ రంగంలో కార్యక్రమాల వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్న సీఎం.. నియోజకవర్గానికి ఒక హబ్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లా కేంద్రంలో కూడా ఒక స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. అదివరకే డిగ్రీలు సాధించిన వారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఈ స్కిల్ సెంటర్లు ఉపయోగపడతాయన్న సీఎం.. నియోజకవర్గాలలో హబ్స్, జిల్లాల వారీగా సెంటర్లలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల రూపకల్పనకు ఒక యూనివర్శిటీని ఏర్పాటు చేయాలన్నారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకునేందుకు ఈ కోర్సులను సంబంధిత యూనివర్శిటీ ద్వారా తయారు చేయించాలని సీఎం సూచించారు.”స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు గతంలో అవినీతమయం అయ్యాయి.. ప్రభుత్వం సొమ్ము రూ.371 కోట్లను దోచుకున్నారు. అలాంటి పరిస్థితులకు ఆస్కారం ఉండకూడదు. నిధుల వినియోగంలో జవాబుదారీతనం ఉండాలి. ప్రభుత్వ రంగంలో స్కిల్ కాలేజీలు, వీటికి సంబంధించి ప్రభుత్వం అమలు చేయనున్న ప్రణాళికతో.. మంచి వ్యవస్థలు ఏర్పడతాయి. నిరంతరాయంగా పిల్లలకు నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.” అని సీఎం అన్నారు.ఎంఎస్ఎంఈలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయాన్ని, మద్దతును నీతి ఆయోగ్ సమావేశంలో ప్రభుత్వం వివరించనుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్టిమెంట్ రంగంలో సాధించిన ప్రగతిని ప్రభుత్వం వివరించనుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో కొనసాగుతున్న పనులను వివరించనుంది. 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్‌ల్యాండింగ్ సెంటర్లతోనూ తీర ప్రాంతంలో గణనీయంగా పెరగనున్న మౌలిక సదుపాయాలు అంశాన్ని రాష్ట్రం వివరించనుంది. కడప, కర్నూలు ఎయిర్‌పోర్టులకు నిధులు పూర్తిస్థాయిలో వెచ్చించి వాటిని సంపూర్ణ వినియోగంలోకి తీసుకొచ్చిన అంశాన్ని ప్రభుత్వం వివరించనుంది. కొత్తగా నిర్మిస్తున్న భోగాపురం ఎయిర్‌పోర్టు అంశాన్నీ కేంద్రం ప్రస్తావించనుంది.నెల్లూరు సమీపంలోని తెట్టువద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం ముందుకుసాగాలన్న సీఎం.. పరిశ్రమల నుంచి క్రమం తప్పకుండా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు.. వారితో నిరంతరం మాట్లాడుతూ ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్న సీఎం.. బ్రాడ్ బ్యాండ్ నెట్‌వర్క్‌ను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

## పట్టుదలతో సాధించి పేదలకు పట్టాలు పంపిణీ

### ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి మే 23 విభారె న్యూస్ :– నంద్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం నాడు పండగ వాతావరణం లో ఇళ్ల పట్టాల పంపిణీ మహోత్సవాన్ని ప్రారంభించిన ఎంపీ , ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం కింద నంద్యాల అర్బన్ పరిధిలోని అర్హులైన 3006 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎస్ఆర్బిసి కాలనీ సమీపంలో కేటాయించిన లేవుట్లలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ మహోత్సవ కార్యక్రమాన్ని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమున్ లు అట్టహాసంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలను రూపొందించడం జరిగింది . ఇందులో భాగంగా ఇళ్ల స్థలాలను, పట్టాలను అర్హులైన అక్కా చెల్లెమ్మలకు పంపిణీ చేసి వారి కళలను సహకారం చేయడం జరిగిందన్నారు . నంద్యాల అర్బన్ పరిధిలో పేదలకు కేటాయించిన ఇళ్లస్థలాలపై టిడిపి నాయకులు దుర్మార్గంగా కోర్టులకు వెళ్లి పంపిణీ చేయకుండా అడ్డుపడుతూ ఆలస్యం అయింది . వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు కోర్టులో వేసిన కేసులను గెలిచారు. వీరందరి కృషితో నేడు పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి ఆద్వర్యంలో నంద్యాల అర్బన్ పరిధిలోని 3006 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ మహోత్సవాన్ని పండుగ వాతావరణం లో చేపట్టడం జరిగిందన్నారు . ఫేస్ వన్ లో కేటాయించిన ఇళ్లస్థలాలను పంపిణీ చేశారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లస్థలాలను , పట్టాలను అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడంతో నేడు పేదల మోముల్లో ఆనందాన్ని, సంతోషాన్ని చూస్తుంటే తమకు గర్వంగా ఉందన్నారు. కోర్టులో వేసిన కేసులోని గెలిచామని, న్యాయం ధర్మం పేదల వైపే ఉ ందన్నారు. పట్టాల పంపిణీ కార్యక్రమంలో కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా లాటరీ పద్ధతిలో పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇళ్లస్థలాలను, పట్టాలను అందించడమే కాకుండా వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అన్ని విధాల సాయం అందిస్తుందని, ప్రతి ఒక్కరు గృహాలను నిర్మించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఆయా వార్డుల వారీగా లబ్ధిదారులైన అక్కాచెల్లెళ్లకు ఎంపీ , ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్, వివిధ శాఖల డైరెక్టర్ల చేతుల మీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, ఆయా శాఖల డైరెక్టర్లు డాక్టర్ కల్లూరి రామలింగారెడ్డి , డాక్టర్ శశికళ రెడ్డి , సునీత అమృతరాజ్, చంద్రశేఖర్ , ఆర్డిఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాన్ , తహసిల్దార్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు , కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వార్డు వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నాటికి రామమందిరం

### తొలిదశ నిర్మాణం పూర్తికి సన్నాహాలు
### అప్పుడే భక్తులకు దర్శన భాగ్యం

అయోధ్య,మే23 : అయోధ్యలోని రామమందిరం నిర్మాణం మొదటి దశ పూర్తి చేసి డిసెంబరుకల్లా భక్తుల కోసం తెరుస్తామని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా వెల్లడించారు.ఈ ఏడాది డిసెంబర్ 30 నాటికి ఆలయ నిర్మాణం మొదటి దశ పూర్తవుతుందని, 2024 చివరి నాటికి మొదటి,రెండవ అంతస్థులకు తుది మెరుగులు దిద్దుతామని మిశ్రా తెలిపారు. డిసెంబరు నెలలోనే రాముడి దర్శనం కోసం ఆలయాన్ని భక్తుల కోసం తెరవనున్నట్లు ఆయన తెలిపారు. రామమందిరాన్ని మూడు దశల్లో నిర్మిస్తామని మిశ్రా పేర్కొన్నారు. 2020వ సంవత్సరం ఆగస్టు 5వతేదీన జరిగిన భారీ వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రామాలయానికి శంకుస్థాపన చేశారు.రామ మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నిపేంద్ర మిశ్రా భక్తుల కోసం మహా ఆలయాన్ని ఎప్పుడు తెరుస్తారనే విషయాన్ని తాజాగా వెల్లడించారు.గ్రౌండ్ ఫ్లోర్‌లో ఐదు మండపాలు ఇతర పనులను మొదటి దశలో పూర్తి చేస్తామని మిశ్రా చెప్పారు.శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ గత వారం అయోధ్యలోని ఆలయంలోని రాళ్లపై చెక్కిన విగ్రహాల ఫోటోలను పంచుకుంది.వచ్చే ఏడాది నాటికి రాముడి విగ్రహం కాకుండా, ఆలయంలో హిందూ శాస్త్రాల ఆధారంగా 3,600 విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు.ప్రధాన ఆలయంతో పాటు ఈ సముదాయంలో మ్యూజియం, డిజిటల్ ఆర్కైవ్‌లు, పరిశోధనా కేంద్రం కూడా ఉంటాయని మిశ్రా వివరించారు.

## ట్రక్కును ఢీకొన్న బస్సు

### ఏడుగురు మృత్యువాత

ముంబై,మే23: నాగపూర్ – పూనె జాతీయ రహదారిపై మంగళవారం ఉ దయం ట్రక్కును బస్సు ఢీ కొట్టింది.ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటన మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో జరిగింది. ఇక ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. పూనె నుంచి బుల్దానాలోని మెహెకర్‌కు వెళ్తున్న బస్సు ఎదురుగా వేగంగా వస్తున్న ట్రక్కును ఢకొట్టింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని స్థానికులు చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో బస్సు, ట్రక్కు రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. ట్రక్కు లాజిస్టిక్ సంస్థతో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఘటనలో బస్సు లోపల సీట్లు, అద్దాలు, కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. అయితే బస్సులోనివారికి ఎలాంటి ప్రాణహాని జరగలేదు. రెస్క్యూ ఆపరేషన్‌లో స్థానికులు పాల్గొని రెండు వాహనాలను రోడ్డుపై నుంచి తీసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఉక్కు పరిశ్రమల ఏర్పాటులో నిర్లక్ష్యం

### నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు
### విశాఖ ఉక్కు అమ్మడం దారుణం

విశాఖపట్టణం,మే23: దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని ప్రకటించిన కేంద్రం తీరు నిరుద్యోగులను వంచించేలా ఉ ంది. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ 2014 డిసెంబర్‌లో ఇచ్చిన నివేదికను 2018 జూన్ 13న సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడంలోనే కేందప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ ఈ ఏడాది సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. అయినా సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో 2017 డిసెంబర్‌నాటి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురించి మాత్రమే పేర్కొనడం వాస్తవాన్ని కప్పిపుచ్చడానికే అన్నది గమనించాలి. ఇలాంటి విషయాల్లో నాలుగేళ్లుగా కాలయాపన చేసి చివరి సంవత్సరం చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించగానే కేంద ప్రభుత్వం కొత్త నాటకానికి తెర లేపడమే. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడుతూనేవుంది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనకు చేపట్టవలసిన చట్ట సవరణను ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు. అలాగే విశ్వాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి. అక్కడ మరిన్ని ఉద్యోగాల కల్పన చేసి, ఉక్కు గనులను కేటాయించాలి. ఎందరో త్యాగ ఫలితంగా ఏర్పడ్డ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మడా దారుణం కాక మరోటికాదు.

# పొంగులేటి వర్సెస్ పువ్వాడ

ఖమ్మం, మే 23, (న్యూస్ పల్స్) పువ్వాడపై బచ్చాగాన్ని నిలబెట్టి గెలిపిస్తానని పొంగులేటి అంటే, ఖమ్మం రాజకీయాల్లో పొంగులేటి ఒక బచ్చా అని పువ్వాడ కౌంటర్ ఇచ్చారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. పువ్వాడపై నేను పోటీ చేయడం కాదు బచ్చాగాన్ని నిలబట్టి గెలిపిస్తానని పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో పొంగులేటికి కౌంటర్ ఇచ్చారు మంత్రి పువ్వాడ. పొంగులేటి డబ్బు బలంతో విర్రవీగుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలోకి వెళ్లాలో తేల్చుకోలేని దుస్థితిలో పొంగులేటి ఉన్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ఉంటూ సొంత పార్టీ నేతలనే ఓడించేందుకు కుట్ర చేశారని పువ్వాడ ఆరోపించారు. పొంగులేటికి ఓ సిద్ధాంతం, విలువ లేవన్నారు. తనను తాను అతి ఊహించుకుంటాడని పొంగులేటిపై ఫైర్ అయ్యారు. ఖమ్మం రాజకీయాల్లో పొంగులేటి ఒక బచ్చా అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పేదలను దోచుకుంటున్న దోపిడీదారులంతా పొంగులేటి పంచన చేరుతున్నారని విమర్శించారు.పొంగులేటి డబ్బులకు ఖమ్మం ప్రజలు అమ్ముడుపోరని మంత్రి పువ్వాడ అన్నారు. బీఆర్ఎస్‌లో ఉండి బాగా సంపాదించి, అదే డబ్బుతో రాజకీయాలు చేస్తున్నారని



ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంగులేటి పద్ధతి మార్చుకోవాలని సీఎం కేసీఆర్ చాలా సార్లు చెప్పారని అయినా ఆయన తీరు మారలేదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సాయంతో వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకుని పనులు చేయకుండానే వందల కోట్లు దోచేశారని విమర్శించారు. ఏ పార్టీలోకి చేరాలో తేల్చుకోలేక ఫ్రస్టేషన్‌లో బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారన్నారు. పొంగులేటి ఆత్మీయ సమావేశాల్లో జనం లేకపోవడంతో ఫ్రస్టేషన్ లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.ఇటీవల జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ పై పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. పువ్వాడపై బచ్చాగాన్ని పెట్టైనా గెలిపిస్తానన్నారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్ భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. మంత్రి అనుచరులు సామాన్యులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. మనుషులను కూడా గౌరవించలేని వ్యక్తి పువ్వాడ అజయ్ అని పొంగులేటి అన్నారు. ప్రజలు తలుచుకుంటే ఎంతటి వాడైనా ఇంట్లో కూర్చోవాల్సిందేనన్నారు. మంత్రి పువ్వాడను ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. అధికారుల అండతో తన సభలను అడ్డుకునేందుకు మంత్రి పువ్వాడ ప్రయత్నిస్తున్నారని పొంగులేటి ఆరోపించారు. తెలంగాణ ప్రజలను మాటల గారడీతో మోసం చేసిన కేసీఆర్ కు రెండుసార్లు అధికారం ఇచ్చారన్నారు. అయితే మరోసారి మోసపోయేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రైతులకు అందించే పథకాలను ప్రభుత్వం రద్దు చేసిందని, ఒక్క రైతుబంధు మాత్రమే అందించి ఏదో గొప్పపని చేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు. కేసీఆర్ కుటుంబానికి ఆదాయం వచ్చే వాటిపై దృష్టి ఉంటుందే తప్పా, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

## ప్రీ పోల్ వద్దు.. పోస్ట్ పోల్ ముద్దు

హైదరాబాద్ మే 23, (న్యూస్ పల్స్)డిసెంబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తు ఎన్నికల పొత్తు (ప్రీ-పోల్ అలయన్స్)పై అధికార బీఆర్ఎస్ ఆసక్తి చూపడం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్.. పార్టీ మొత్తం 104 మంది ఎమ్మెల్యేలను, పార్టీ నాయకులు.. మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు సమాచారం. అవసరమైతే ఎన్నికల అనంతర పొత్తులను పార్టీ పరిశీలిస్తుందని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. 2014, 2018లో బీఆర్ఎస్ పార్టీ పొత్తు లేకుండా అన్ని స్థానాల్లో పోటీ చేసి రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ సారికూడా పార్టీ 'హ్యాట్రిక్' లక్ష్యంగా పెట్టుకుంది. సొంతంగా ఈ ఫీట్ సాధించాలనుకుంటున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలోని ఇతర పార్టీలన్నీ తమ రాజకీయ ఎత్తుగడలతో బలంగా ఉన్నందున పొత్తుల కోసం వామపక్షాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం బీఆర్ఎస్‌కి మాత్రమే ఉంది. నవంబర్ 2022లో జరిగిన మునుగోడు అసెంబ్లీ ఉపఎన్నికలో.. బీజేపీని ఓడించడానికి బీఆర్ఎస్ వామపక్షాలతో ముందస్తు ఎన్నికల కూటమిని ఏర్పాటు చేసి విజయం సాధించింది. అయితే ఆ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో కూటమిని మళ్లీ ఏర్పాటు చేసే అవకాశం లేదని తెలుస్తోంది. కాగా వామపక్షాలతో బీఆర్ఎస్ ఎన్నికల కూటమి కేవలం మునుగోడుకు మాత్రమే పరిమితం కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పట్లో ప్రకటించారు. సీఎం ముందు పెద్ద సవాళ్లు.. మునుగోడు ఎన్నికలు జరిగి ఏడు నెలలు గడుస్తున్నా వామపక్ష పార్టీలతో పొత్తు పెట్టుకోవడానికి ముఖ్యమంత్రి వైపు నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో, సహకరించడంలో విఫలమైనందుకు వామపక్ష పార్టీల నాయకులు అధికార పార్టీతో కలత చెందుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసేందుకు సీపీఐ, సీపీఎం ఇప్పటికే ఒక అంగీకారం కుదుర్చుకుని ఖమ్మం జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోని మరికొన్ని నియోజకవర్గాల్లో తమ రాజకీయ ఉన్నచోట్ల కార్యకలాపాలను వేగవంతం చేశాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సహా వామపక్ష నేతలు తమను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకత్వంపై బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల, సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మాట్లాడుతూ.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తర్వాత, ఎన్నికల పొత్తుల కోసం తమకు 'కొత్త ఎంపికలు' వచ్చాయని చెప్పారు. అయితే, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ పార్టీలు కొన్ని సీట్లు గెలుచుకుని, హంగ్ అసెంబ్లీ ఏర్పడితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి బీఆర్ఎస్ నాయకత్వం వామపక్ష పార్టీలతో ఎన్నికల అనంతర పొత్తుకు సిద్ధంగా ఉంటుంది.

## మరో రెండు భారీ బహిరంగసభలు..

హైదరాబాద్, మే 23, (న్యూస్ పల్స్)వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా తెలంగాణ బీజేపీ దూకుడు పెంచుతోంది. కర్ణాటక ఫలితాలతో కాస్త నిరాశలో ఉన్న రాష్ట్ర బీజేపీ వర్గాలు.. మళ్లీ స్పీడ్ పెంచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగా వచ్చే నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించేందుకు బీజేపీ ప్లాన్ చేసింది. ఈ సభలకు జాతీయ అగ్రనేతలు కూడా రానున్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ వీటికి సంబంధించిన వివరాలను ప్రకటించారు.ఒక సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొననుండగా.. మరో సభలో జాతీయ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. సోమవారం చంపాపేటలో తెలంగాణ బీజేపీ కార్యవర్గ సమావేశాలు బండి సంజయ్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, ముఖ్య నేతలు హాజరుకానున్నారు. తెలంగాణలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారుఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. మే 30 నుంచి జూన్ 30 వరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 9 ఏళ్లల్లో తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణలో కేంద్ర పథకాలు అమలు కావడం లేదని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పారు. కేంద్ర నిధులను సర్కార్ దారి మళ్లిస్తుందని అన్నారు. మోదీ నేతృత్వంలో చాలా విజయాలు సాధించినట్లు బండి చెప్పారు.బీఆర్ఎస్ పర్కార్ వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బండి సంజయ్ తెలిపారు. పేదల కోసం మోదీ సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడలేకపోయిందని ఆరోపించారు. గరీబ్ కల్యాణ్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన వంటి పథకాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, బీజేపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి కరెంట్ కనెక్షన్లు ఇచ్చిందన్నారు. రైతు వేదికలకు కేంద్రం నిధులు ఇచ్చిందని, పేద ప్రజలకు కాపాడేది మోదీ మాత్రమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తోందని, అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలో ఉంటే ఎంతో మేలు జరిగే అవకాశముందని, డబుల్ ఇంజిన్ సర్కార్ అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బండి సంజయ్ సూచించారు. పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం లేదని, ఇక్కడ అమలు చేస్తే పేదలకు ఎంతో లాభం జరుగుతుందన్నారు.

## జూలై మొదటి వారంలో తెలంగాణకు ప్రియాంక



హైదరాబాద్, మే 23, (న్యూస్ పల్స్) ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ మరోసారి తెలంగాణ పర్యటనకు రానున్నారని తెలుస్తోంది. ఈ నెలలో హైదరాబాద్‌లో జరిగిన యూత్ డిక్లరేషన్ సభలో ఆమె పాల్గొని తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రియాంకగాంధీ మరోసారి రాష్ట్ర పర్యటనకు వచ్చేందుకు సిద్దమైనట్లు సమాచారం. జూన్ చివరివారం లేదా జులై మొదటివారంలో ప్రియాంకగాంధీ తెలంగాణ పర్యటనకు వచ్చేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయినట్లు రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభకు టీపీసీసీ ప్లాన్ చేస్తోంది. ఈ సభలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నారని సమాచారం. ఈ సభకు పాల్గొనేందుకు ప్రియాంకగాంధీ రానున్నారని తెలుస్తోంది. ఈ నెలలో హైదరాబాద్‌లో జరిగిన యూత్ డిక్లరేషన్ సభలో ప్రియాంకగాంధీ పాల్గొన్నారు. కర్ణాటక ఎన్నికల ప్రచారం ముగించుకుని నేరుగా హైదరాబాద్‌కు వచ్చారు. సభలో పాల్గొని యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన అంశాలను ఆమె స్వయంగా చదివి వినిపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా హామీలను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చారు. ప్రియాంకగాంధీ సభతో రాష్ట్రంలో కాంగ్రెస్ క్యాడర్‌కు సరికొత్త ఉత్సాహం వచ్చింది. దీంతో మరోసారి ప్రియాంకగాంధీతో సభ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోన్నారు.కర్ణాటక ఎన్నికలు ముగియడంతో తెలంగాణపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి పెట్టింది. కర్ణాటక గెలుపుతో వచ్చిన ఉత్సాహంతో రాష్ట్రంలో వరుస సభలు, సమావేశాలతో దూసుకెళ్లాలని భావిస్తోంది. ఇప్పటికే రేవంత్ రెడ్డి తొలి విడత పాదయాత్ర పూర్తవ్వగా.. త్వరలో మరో విడత పాదయాత్ర చేపట్టనున్నారు. ఇక సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర గత నెల రోజులుగా కొనసాగుతూనే ఉంది. భట్టి పాదయాత్ర కూడా కాంగ్రెస్‌కు మైలేజ్‌ను తీసుకొచ్చింది. ఇదే జోష్‌ను కొనసాగించేందుకు రాష్ట్రంలో బహిరంగ సభలకు టీ కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది.ఈ బహిరంగ సభలలో వర్గాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించనుంది. ఇప్పటికే వరంగల్ సభలో రాహుల్ గాంధీ స్వయంగా పాల్గొని రైతు డిక్లరేషన్ ప్రకటించగా.. ఇటీవల హైదరాబాద్‌లో ప్రియాంకగాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. త్వరలో బీసీ, మహిళా, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లను కూడా ప్రకటించనున్నారు. మహిళా డిక్లరేషన్ ప్రకటించడానికి సోనియా గాంధీని తీసుకురావాలని టీపీసీసీ భావిస్తోంది. జాతీయ అగ్రనేతలతో ఈ డిక్లరేషన్లను ప్రకటించేలా ప్లాన్ చేశారు. డిక్లరేషన్లను ప్రకటించడమే కాకుండా.. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తోన్నారు. డిక్లరేషన్ల గురించి జోరుగా ప్రచారం చేయాలని టీ కాంగ్రెస్ భావిస్తోంది.

## కాంగ్రెస్ లో వేరుకుంపటి పాలిటిక్స్



హైదరాబాద్, మే 23, (న్యూస్ పల్స్)కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయంతో తెలంగాణలోనూ అదే రిపీట్ అవుతుందని పీసీసీ చీఫ్ రేవంత్ ఇటీవల ధీమా వ్యక్తం చేశారు. అక్కడి గెలుపుతో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లోనూ సంబురాలు జరిగాయి. పలువురు సీనియర్ నేతలు కూడా హాజరయ్యారు. కర్ణాటక విజయంతో తెలంగాణలోని కాంగ్రెస్ కేడర్‌లో జోష్ పెరిగింది. కానీ వారిని నడిపించే సీనియర్ నాయకులు మాత్రం స్తబ్దుగా ఉన్నారు. పట్టీపట్టనట్లుగా సైలెంట్ అయిపోయారు. కర్ణాటకలో పార్టీ విజయానికి అన్ని స్థాయిల్లోని లీడర్లు ఐక్యంగా ఉండడమే కారణమని గొప్పగా చెప్పుకుంటున్నా తెలంగాణలో యూనిటీపై మాత్రం పెదవి విరుస్తున్నారు. ఐక్యంగా ఉండి పనిచేసి తెలంగాణలో పార్టీని పవర్‌లోకి తెచ్చినా ఆ క్రెడిట్ మొత్తం పీసీసీ చీఫ్‌కు వ్యక్తిగతంగా దక్కుతుందనే భావనతో ఉన్నారు. ఈ కారణంగానే సీనియర్లు ఎవరికివారే అనే తరహాలో ఉండిపోయారు. తెలంగాణలో అధికార పార్టీ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, అది కాంగ్రెస్‌కు కలిసొస్తుందనే అభిప్రాయంలో నేతల మధ్య ఎలాంటి తేడాలూ లేవు. అందరూ గట్టిగా కొట్లాడితే బీఆర్ఎస్‌ను ఓడించడం ఖాయమనే భావనతోనే ఉన్నారు. కానీ ఐక్యం కావడంలో ఎవరి అభిప్రాయాలు వారికున్నాయి.గెలిస్తే రేవంత్ హీరో అయిపోతారని, విడివిడిగా సీనియర్లు చేసిన కృషికి తగిన గుర్తింపు లేకుండా పోతుందనేది పలువురి సీనియర్ల వాదన. ఈ కారణంగానే సీనియర్లు చాలామంది పార్టీకి సంబంధించిన ఉమ్మడి కార్యాచరణలో పాలుపంచుకోడానికి సుముఖంగా లేరు. పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున్ ఖర్గే లాంటి నేతలు వచ్చినప్పుడు మాత్రం వేదికల మీద కనిపిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని సీనియర్ నేతలు కోరుకుంటున్నప్పటికీ కర్ణాటక విజయాన్ని స్థానికంగా మైలేజ్ పొందేలా యాక్టివిటీస్ చేపట్టలేదు. జిల్లాల్లో ర్యాలీలు, సంబురాలు లాంటి సెలబ్రేషన్స్ చేయకుండా సైలెంట్‌గా ఉండిపోయారు. సొంత జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఇలాంటి ప్రోగ్రామ్స్ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ప్రజల్లో వ్యక్తిగతంగా గుర్తింపు పొందే అవకాశమున్నా ఆ దిశగా ఆలోచించలేదు. రాష్ట్ర పార్టీ నాయకత్వం సైతం జిల్లాల్లో విజయోత్సవ ర్యాలీల తరహాలో ప్లానింగ్ ఇవ్వలేదు. పీసీసీ చీఫ్‌తో చాలామంది సీనియర్లు అంటీ ముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు.చాలా కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. రకరకాల కారణాలతో గైర్హాజరవుతున్నారు. దీనికి తోడు వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోడానికి పాదయాత్రలు చేసుకుంటున్నారు. కర్ణాటకలో విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం ఐక్యంగా ఉండడం ద్వారానే విజయం సాధ్యమైందని జాతీయ, రాష్ట్ర నేతలంతా బహిరంగంగానే చెప్తున్నారు. కానీ తెలంగాణ విషయంలో అలాంటి ఐక్యత సాధ్యమేనా అనే అనుమానాలు ఉన్నాయి.సోషల్ మీడియా ద్వారా ఉద్దేశపూర్వకంగానే తన ప్రతిష్టను దిగజార్చే పనులు జరుగుతున్నాయంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారు. అలాంటి పోస్టులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు కంప్లైంట్ కూడా చేశారు. ఇక పలువురు సీనియర్ నేతలు గాంధీభవన్‌కు రావడమే గగనమైపోయింది. వ్యక్తిగతంగా ఇమేజ్ పెంచుకోవడం, వారి స్థానాన్ని పదిలం చేసుకోవడంపై చూపించిన ఆసక్తిని పార్టీ కోణం నుంచి ఆలోచించడంలేదనే వాదన బలంగా వినిపిస్తున్నది.అన్ని స్థాయిల్లోని నాయకత్వాన్ని కలుపుకుపోవడంలో పీసీసీ చీఫ్ విఫలమయ్యారనేది సీనియర్ల వాదన. పార్టీ నాయకత్వాన్ని జీర్ణించుకోలేక వేరుకుంపటి పాలిటిక్స్ నడిపిస్తున్నారన్నది రేవంత్ ఆరోపణ. ఈ రెండు రకాల అభిప్రాయాలతో పార్టీ సమిష్టి పనివిధానం వర్కవుట్ కావడంలేదని, ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది హైకమాండ్ ఆవేదన. అగ్రనేతలతో భారీ స్థాయి మీటింగుల నిర్వహణ, డిక్లరేషన్‌లతో వివిధ సెక్షన్ల ప్రజలకు దగ్గరవ్వాలన్నది రేవంత్ ప్లాన్.

## టిక్కెట్ల కోసం పోటా పోటీ

అదిలాబాద్, మే 23, (న్యూస్ పల్స్)ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధికార భారతీయ రాష్ట్ర సమితి పార్టీ టిక్కెట్ల కోసం పోటీ పెరిగింది. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయ అభ్యర్థుల కోసం.. అధికార పార్టీ హైకమాండ్ వెతుకుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రత్యర్థి నేతలు మరింత తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే మంచిర్యాల, నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ టిక్కెట్ల కోసం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీలు, ఓడిపోయిన అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన ప్రజాప్రతినిధిగా ప్రచారం చేసుకుంటూ మంచిర్యాల నుంచి టికెట్ కోసం పోటీపడుతున్నారు. తన టిక్కెట్ కోసం ప్రచారం చేసేందుకు బ్రాహ్మణ సంఘాలు, వారి నేతలను కలుస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పురాణం సతీష్ క్రియాశీలక పాత్ర పోషించారు. మంచిర్యాల జిల్లా కోల్ బెల్ట్‌లో పార్టీని బలోపేతం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా భావించిన మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్‌రెడ్డి కూడా మంచిర్యాల నుంచి టికెట్ ఆశించారు. మంచిర్యాల నియోజకవర్గంలోని కోల్ బెల్ట్‌లో మంచి పట్టున్న అరవింద్ గతంలో రెండు సార్లు సిట్టింగ్ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు మద్దతు పలికి దివాకర్ గెలుపును ఖాయం చేశారు. అయితే మంచిర్యాల టిక్కెట్ తనకే కావాలని దివాకర్ రావు కోరుతున్నారు. అయితే, వయసు పైబడిన కారణంగా ఆయనను పరిగణనలోకి తీసుకోని పక్షంలో, ఆయన తన కుమారుడు విజిత్‌కు మంచిర్యాల టిక్కెట్ కావాలని కోరుతున్నారు.రాజకీయంగా చురుగ్గా ఉన్న విజిత్ గత నెలలో మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఇదిలా ఉంటే.. నిర్మల్ నుంచి రెండుసార్లు బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయిన కె.శ్రీహరిరావు ఆ తర్వాత మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి దూరంగా ఉన్నారు. కానీ శ్రీహరిరావు పట్టు వదలలేదు.

## సిటీలో సైకిల్ ట్రాక్ లు

హైదరాబాద్, మే 23, (న్యూస్ పల్స్)హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నానాటికీ పెరిగిపోతుంది. వాహనాల నుంచి వచ్చే కాలుష్యం కారణంగా వాతావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. వాయు, శబ్ధ కాలుష్యాలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో నాన్- మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్‌ని ప్రోత్సహించే ప్రయత్నాల్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో సైకిల్ ట్రాక్‌లను ప్రతిపాదించింది.వీటిలో మూడు ట్రాక్‌లు ఈ ఏడాది సెప్టెంబరు నాటికి అందుబాటులోకి రానున్నాయి. మరో మూడు ట్రాక్‌లు నవంబర్ నాటికి సైక్లిస్ట్‌లకు అందుబాటులోకి వస్తాయని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. ఇందులో నర్సాపూర్ క్రాస్‌రోడ్స్- బాలానగర్ జంక్షన్ -జేఎన్‌టీయూ-హైదర్‌నగర్ వరకు ఒకటి.. ఐడీఎల్ లేక్- ఎన్‌హెచ్ 65- జేఎన్‌టీయూ - మూసాపేట్ మీదుగా రెయిన్‌బో విస్టా- ఐడీఎల్ లేక్ వరకు మరొకటి, ఐడీఎల్ జంక్షన్ నుంచి జేఎన్‌టీయూ జంక్షన్ వరకు మూడో ట్రాక్‌ను అందుబాటులోకి తేనున్నారు.ఇవే కాకుండా తార్నాక నుంచి మెట్టుగూడ మెట్రో స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా సైకిల్ ట్రాక్‌ను అభివృద్ధి చేయనున్నారు. నగరంలోని పశ్చిమ భాగంలో బయో డైవర్సిటీ జంక్షన్ నుండి లెదర్ పార్క్ వరకు ఒక ట్రాక్, రోలింగ్ హిల్స్ నుండి ంఏఉ హాస్పిటల్స్ వరకు మరొక ట్రాక్‌ను అభివృద్ధి చేస్తున్నారు. నవంబరు నాటికి ఈ ట్రాక్‌లు కూడా సైక్లిస్టులకు అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు.జీహెచ్‌ఎంసీనే కాకుండా హెచ్‌ఎండీఏ సైతం సైకిల్ ట్రాక్‌లను అభివృద్ధి చేస్తోంది. ఖాజాగూడ క్రాస్‌రోడ్డు నుంచి నానక్‌రామ్‌గూడ రోటరీ వరకు హెచ్‌ఎండీఏ ఓ సైకిల్ ట్రాక్‌ను నిర్మించింది. ఈ సైకిల్ ట్రాక్‌లను ట్రాఫిక్ నుంచి వేరు చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. సైకిల్ ట్రాక్‌లకు ఇరువైపులా.. కాంక్రీట్ దిమ్మలను (బొల్లార్డ్స్) నిర్మించనున్నారు. ఇతర వాహనాలు సైకిల్ ట్రాక్‌లలోకి రాకుండా సైక్లిస్టులు సాఫీగా వెళ్లేందుకు ఈ ఏర్పాట్లు చేస్తు?న్నారు.

## దగ్గు మందు ఎగుమతులపై కేంద్రం నిబంధనలు



న్యూఢిల్లీ : దగ్గు మందు ఎగుమతులపై కేంద్రం కీలక నిబంధనలు జారీ చేసింది. దగ్గు సిరప్‌లకు ప్రభుత్వ ల్యాబ్‌ల్లో అనుమతి తప్పనిసరి చేసింది. ప్రభుత్వ ల్యాబ్‌ల్లో తనిఖీ తర్వాతే ఎగుమతులకు అనుమతి ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. జూన్ 1వ తేదీ నుంచి దగ్గు మందు ఎగుమతులపై నిబంధనలు వర్తించనున్నారు. భారత్‌కు చెందిన పలు ఫార్మా కంపెనీలు ఎగుమతి చేస్తున్న దగ్గు సిరప్‌ల నాణ్యతపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు తలెత్తిన తర్వాత కేంద్రం ఈ నిబంధనలు జారీ చేసింది.అయితే ప్రభుత్వ ల్యాబ్స్ దగ్గు సిరప్‌లను పరీక్షించిన తర్వాత.. తప్పనిసరిగా ఓ ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తాయి. ఆ ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా అధికారులకు చూపించాలని నిబంధన విధించింది.ఇండియన్ ఫార్మకోపోయియా కమిషన్, ఆర్‌డీటీఎల్ ? చండీఘర్, సెంట్రల్ డ్రగ్స్ ల్యాబ్ ? కోల్‌కతా, సెంట్రల్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ? చెన్నై, హైదరాబాద్, ముంబై, ఆర్‌డీటీఎల్ ? గువహటితో పాటు రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపు పొందిన ఎన్ఏబీఎల్ వంటి ల్యాబ్‌ల్లో దగ్గు సిరప్‌లను పరీక్షించేందుకు అవకాశం కల్పించారు.

# వైసీపీ ఎమ్మెల్యే, టీడీపీ ఎంపీ...



విజయవాడ, మే 23, ఎన్టీఆర్ జిల్లా నందిగామ రాజకీయాల్లో ఆసక్తికర దృశ్యాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఒకరు ప్రతిపక్ష పార్టీ ఎంపీ.. మరొకరు అధికార పార్టీ ఎమ్మెల్యే.. ఇద్దరు ఒకరినొకరు ప్రశంసలు కురిపించుకున్నారు.. బాగా పనిచేస్తున్నారంటూ కితాబిచ్చుకోవడంతోపాటు.. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలంటూ ఇదరువు నేతలు హితోక్తులు బోధించారు.. అభివృద్ధి పనుల్లో అధికార, విపక్షాలు కలిస్తే మంచిదంటూ వ్యాఖ్యానించారు. వారెవరో కాదు.. టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని, వైసీపీ ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు.. అయితే, టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని ఇటీవల కాలంలో ఏం చేసినా చర్చే.. విజయవాడ లోక్‌సభ పరిధిలోని టీడీపీ నేతలతో ఆయనకు పడటం లేదు. కానీ.. నియోజకవర్గాల్లో ఆయన

## దోస్తీ మేరా దోస్తీ

పనులు.. పర్యటనలు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఎంపీ నిధులతో నందిగామ నియోజకవర్గంలోని తోటరావులపాడులో వాటర్ ట్యాంక్ నిర్మించారు. వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవానికి టీడీపీ ఎంపీ కేశినేని నానితోపాటు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు కూడా హాజరయ్యారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీల మధ్య రాజకీయం ఉప్పు నిప్పుగా ఉన్న తరుణంలో ఇలా టీడీపీ ఎంపీ.. వైసీపీ ఎమ్మెల్యే ఒకేచోట కనిపించడం చర్చగా మారింది. ఎంపీ నానిని వైసీపీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరిస్తే.. బదులుగా ఎమ్మెల్యే జగన్మోహన్‌రావును కూడా శాలువాతో గౌరవించారు ఎంపీ. ఇద్దరూ పక్క పక్కనే కూర్చుని మాట్లాడుకున్నారు. ఆపై కలిసే వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలని చెప్పిన ఎంపీ కేశినేని నాని.. అక్కడితో ఆగకుండా వైసీపీ ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు చక్కగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ నాలుగేళ్లుగా తనకు తెలుసు అన్నారు కేశినేని నాని. వాళ్ళు మంచి చేస్తున్నారు కాబట్టి ప్రశంసించాను అన్నారు. తనకు తెలిసినంత వరకు మొండి తోక బ్రదర్స్ చాలా మంచి వాళ్లు అని మరోసారి కితాబు ఇచ్చారు. ఇసుకలో వాటాలు, మైనింగ్‌లో వాటాలు ఇవ్వకపోతే ధర్నా చేసేలా బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేయబోనంటూ నాని సీరియస్ కామెంట్స్ చేశారు. బెజవాడ పార్లమెంట్‌కు ఎవరు మంచి చేస్తే వాళ్ళతో కలుస్తానన్నారు.

తెలంగాణ కోసం గొంగళి పురుగునైనా ముద్దాడుతా అని కేసీఆర్ అంటే తాను బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసం ముళ్ళ పందితో అయినా కలుస్తాను అంటూ వ్యాఖ్యానించారు. ఎంపీగా ఉన్న తాను పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేయాలంటే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు నాని. వైసీపీలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు ఉదయభాను, మొండి తోక సమన్వయము చేసుకోవటం వల్ల ఎంపీ ల్యాండ్ నిధులు ఇచ్చి పనులు చేస్తున్నాను అన్నారు. ప్రతిపక్షాలతో సిద్ధాంత పరమైన ఫైట్ ఉంటుందన్నారు కేశినేని నాని. బెజవాడ అభివృద్ధి కోసం ఎవరితోనైనా కలిసి పనిచేసేందుకు సిద్ధమని తెలిపారు. తాను ఢిల్లీ మనిషిని అన్నారు. ఎంపీగా ఉన్నా లేకపోయినా తనకు ఉన్న పరిచయాలతో బెజవాడ ప్రజలకు సేవ చేస్తానని చెప్పుకొచ్చారు. తాను ఏమన్నా మాట్లాడితే పార్టీ మారుతున్నా అని ప్రచారం చేస్తున్నారని ప్రత్యర్థులను ఎద్దేవా చేశారు. తన వల్ల టీడీపీకి నాలుగు ఓట్లు పడాలి అనే పనులే చేస్తానన్నారు. గడ్కరీ, చంద్రబాబుకి తాను శిష్యుడినని చెప్పుకొచ్చారు కేశినేని నాని. వెనుకబడిన బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. తన శ్వాస, ఊపిరి అన్నీ బెజవాడ పార్లమెంట్ కోసమే అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇక వైసీపీ ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు వంతు వచ్చింది. ఆయన కూడా తగ్గేదే లేదన్నట్టుగా టీడీపీ ఎంపీ కేశినేని నానిని పొగడ్తల్లో ముంచెత్తారు. అయితే, నందిగామ వైసీపీ ఎమ్మెల్యేను ఎంపీ కేశినేని నాని ఎందుకు పొగిడారు..? స్థానిక టీడీపీ నేతలపై ఉన్న అక్కసుతోనే కేశినేని నాని గేర్ మార్చారా..? మాజీ ఎమ్మెల్యే సౌమ్య టీడీపీ నేత కేశినేని చిన్ని శిబిరంలో ఉన్నారా..? టీడీపీలోని ప్రత్యర్థులను ఇరుకున పెట్టేందుకే నాని వ్యూహం మార్చారా.. అనే ప్రశ్నలు ప్రస్తుతం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఏపీ బీఆర్ఎస్ దిక్కే లేదా

గుంటూరు, మే 23, గుంటూరులో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర కార్యాలయాన్ని ఆదివారం రోజున గ్రాండ్‌గా ప్రారంభించారు. అయితే ఆఫీసు ఓపెన్ చేసి 24 గంటలైనా గడవకముందే రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఫ్లెక్సీ బోర్డులను చింపి, పార్టీ జెండాలను తొలగించారు. దాడిపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉదయం 11.35 గంటలకు గుంటూరులోని మంగళగిరి రోడ్డులోని ఏఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలోని ఐదంతస్తుల భవనంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట చంద్రశేఖర్ ఆచితూచి మాట్లాడారు. కేవలం కేసీఆర్ గొప్పతనాన్ని ప్రస్తావించి.. ఆయనకు పీఎం అయ్యే యోగ్యత ఉందని చెప్పారే.. తప్ప ఏపీలోని ప్రధాన పార్టీలపై ఎలాంటి కామెంట్స్ చేయలేదు. అయినప్పటికీ దుండగులు పార్టీ ఆఫీసుపై దాడి చేయడం చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి లభిస్తున్న స్పందనను జీర్ణించుకోలేక ప్రత్యర్థి పార్టీల సభ్యులు ఇలాంటి దాడికి పాల్పడి ఉంటారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రాలో వచ్చే ఎన్నికలకు సిద్ధం అయ్యేలా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈవారం నుంచి పార్టీ కార్యక్రమాలు ఇక్కడి నుంచే జరగనున్నాయి. ఏపీ ఎన్నికల్లో ఎలాంటి వ్యూహం అమలు చేయాలి వంటి ప్రణాళికలు ఇక్కడి నుంచే జరగనున్నాయి. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్ కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటికే మహారాష్ట్రలో దూకుడుగా వెళ్తున్న బీఆర్ఎస్ నెక్ట్స్ మధ్యప్రదేశ్‌లో అడుగుపెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలో దూకుడుగా పార్టీ కార్యాలయం సిద్ధం చేసింది. ఆఫీసును అట్టహాసంగా ప్రారంభించినా దానికి జనం నుంచి కానీ నేతల నుంచి కానీ పెద్దగా స్పందన రాలేదు. ఆఫీసు ఫుల్?..ఓపెనింగ్స్ డల్ అన్నట్టు ఉంది సిట్యువేషన్. అదరగొడుతుందనుకున్న కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో రెస్పాన్స్ లేదు. ఏపీలో విస్తరించి తర్వాత అన్ని రాష్ట్రాల్లో విస్తరించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ వ్యూహాలు సిద్ధం చేశారు.

## నేడు అంతర్జాతీయ అన్నదమ్ముల దినోత్సవం




మే 24వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈరోజు అంతర్జాతీయ అన్నదమ్ముల దినోత్సవం. ప్రతి సంవత్సరం ఫాదర్స్, మదర్స్ డే, లవర్స్ డే మాదిరి బ్రదర్స్ డే ను ప్రపంచ దేశాలు నిర్వహించుకుంటున్నాయి. సోదరుడు అంటే అన్నాతమ్ముడు ఎవరైనా కావొచ్చు. మనతో ఆత్మీయంగా స్నేహితుడి మాదిరి ఉండే వ్యక్తి సోదరుడు. సోదరులు ఉంటే రక్త సంబంధమే కాదు. మనతో ఆత్మీయంగా ఉండే స్నేహితులను కూడా సోదరులుగా భావించవచ్చు. వారికి కూడా విషెస్ చెప్పొచ్చు. అంతర్జాతీయ అన్నదమ్ముల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 24న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో అంతర్జాతీయ బ్రదర్స్ డే జరుపుకుంటారు. అయితే ఈ బ్రదర్స్ డే ఎందుకు జరుపుకుంటారు. అసలు ఎప్పుడూ ప్రారంభమైందో తెలుసుకుందామా... 2005 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం మే 24న బ్రదర్స్ డే జరుపుకుంటారు. అలబామాకు చెందిన సిరామిక్ కళాకారుడు, శిల్పి, రచయిత సి డేనియల్ రోడ్స్ మొదటగా ఈ రోజును జరుపుకోవడం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10న జరుపుకునే నేషనల్ సిబ్లింగ్స్ డే దినోత్సవం మాదిరిగానే ప్రతి సంవత్సరం మే 24న బ్రదర్స్ డే జరుపుకుంటారు. అయితే మొదట్లో దీనిని కేవలం అమెరికాలో మాత్రమే జరుపుకునేవారు. తర్వాత ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా ఈరోజును జరుపుకోవడం ప్రారంభించాయి. కొన్ని దేశాలలో ఈరోజున అధికారిక సెలవు దినంగా పాటిస్తారు. ఈ రోజున సోదరులు పరస్పరం బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. కొన్ని దేశాల్లో వారి సోదరులకు ఇష్టమైనవి వంటకాలు చేసి కలిసి భుజిస్తారు. అన్నాదమ్ములు పరస్పరం తమపై ప్రేమ చాటుకునేందుకు ఉద్దేశించినదే బ్రదర్స్ డే.

# కోటంరెడ్డి హౌస్ అరెస్ట్



నెల్లూరు, మే 23, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన్ను ఇంటినుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఆయన ఇంటి చుట్టూ పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు మోహరించాయి. ఆయన అనుచరుల ఇళ్ల వద్ద కూడా పోలీసులు మోహరించారు, ఎవర్నీ బయటకు రానివ్వడంలేదు. ఎమ్మెల్యే కోటంరెడ్డి క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్ని ప్రారంభిస్తామని చెప్పారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నెల్లూరులోని చర్చిల వద్ద ఒక్కో ఇటుక సేకరించి తెచ్చారు. వాటితో పనులు మొదలు పెడతామన్నారు. గాంధీనగర్ లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కి కేటాయించిన స్థలంలో నిరసన తెలిపే అవకాశం ఉండటంతో పోలీసులు ఆయన ఇంటిని చుట్టుముట్టారు. గతంలో కూడా పొట్టేపాలెం కలుజు వద్ద నిరసనకు వెళ్లే సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. ఇప్పుడు మరోసారి ఆయన్ను అడ్డుకున్నారు. నెల్లూరు నగరంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ సాధన కోసం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోరాటం చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనెల 18 వరకు ప్రభుత్వానికి డెడ్ లైన్ పెట్టి మరీ ఆయన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా పోస్ట్ కార్డ్ లతో ప్రభుత్వానికి విన్నపాలు పంపించారు, ఆ తర్వాత మెసేజ్ లు, వాట్సప్ మెసేజ్ ల ద్వారా సమస్య తీవ్రతను వారి దృష్టికి తీసుకెళ్లారు. అయినా కూడా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తానే స్వయంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామంటూ ముందుకొచ్చారు. చర్చిలనుంచి ఇటుకలను సేకరించారు.. పనులు మొదలు పెట్టేందుకు ఆయన మంగళవారం ఉదయం గాంధీ నగర్ ప్రాంతానికి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్ట్‌లకు భయపడేది లేదన్నారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని చెప్పారు. తనను అరెస్ట్ చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గత నాలుగేళ్లలో 2019లో ఒకసారి, 2021లో ఒకసారి, 2022లో ఒకసారి, స్థానిక ఎమ్.ఎల్.ఎ.గా ముఖ్యమంత్రిని కలసి, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు కోసం 3 సార్లు సంతకాలు చేయించానని, అయినా పని కాలేదని అన్నారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. సాక్షాత్తూ సీఎం మూడు సార్లు సంతకాలు చేసినా అతీగతీ లేదని సెటైర్లు వేశారు కోటం రెడ్డి. అప్పటి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వేదాయపాళెం, గాంధీ నగర్‌లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కోసం 150 అంకణాల స్థలాన్ని కూడా కేటాయించేలా చూశామన్నారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. గత్యంతరం లేని పరిస్థితుల్లో అధికార పక్షానికి దూరంగా జరిగిన శాసనసభ్యుడిగా నేడు ప్రజల పక్షాన ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమయ్యానని చెప్పుకొచ్చారు. వేల మంది క్రిస్టియన్ సోదరులకు మేలు చేసే క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేవలం 6 కోట్లు నిధులు ఇవ్వలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. నెల్లూరులో క్రిస్టియన్ కమ్యూనిటి హాల్ కోసం 6 కోట్లు నిధులు విడుదల చేస్తామని బహిరంగ ప్రకటన చేయకపోతే ప్రతీ చర్చి నుంచి ఒక్కో ఇటుక రాయిని తీసుకువచ్చి, క్రిస్టియన్ సోదరులతో గాంధీ నగర్ లోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థలం వద్ద నిరసన తెలియజేస్తామని గతంలో హెచ్చరించారు. అన్నట్టుగానే ప్రతి చర్చినుంచి ఇటుకలను సేకరించారు. సోమవారం సాయంత్రం గాంధీ నగర్ వెళ్లి ఏర్పాట్లు పరిశీలించారు, ఈరోజు ఉదయం గాంధీనగర్ కు వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు తనతోపాటు, తన అనుచరుల ఇళ్లను కూడా చుట్టుముట్టడం సమంజసం కాదంటున్నారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. అరెస్ట్ లతో తమని అణగదొక్కాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నా పనులు కావడంలేదని, అందుకే తాను పార్టీనుంచి బయటకొచ్చానని, ప్రజల తరపున పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

## పనబాక...కర్చీఫ్ వేసేసుకున్నారా

గుంటూరు, మే 23, రాబోయే ఎలక్షన్స్‌లో కచ్చితంగా బాపట్ల పార్లమెంటు స్థానం నుంచి కొత్త అబ్యర్థే రంగంలోకి దిగుతారన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత ఎంపీ ఇక్కడ నుంచి తిరిగి పోటీ చేయడానికి ఆసక్తి కనబరచడం లేదు. మాజీ మంత్రి మాత్రం పార్టీ ఆదేశిస్తే తాను పోటీకి సిద్ధమంటున్నారు. ఈ ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గంపై పలువురు దళిత నాయకులు ఆసక్తి కనబరుస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల నుంచి కొత్త మొఖాలే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తాయని మాత్రం భావిస్తున్నారు. బాపట్ల లోక్ సభ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో ఎవరూ బరిలోకి దిగుతారా అన్న అంశంపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో వైసిపి నుంచి నందిగం సురేష్ బరిలోకి దిగారు. టిడిపి నుంచి మాల్యాద్రి పోటీ చేసి సురేష్ చేతిలో ఓడిపోయారు. ఓటమి తర్వాత మాల్యాద్రి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గెలిచిన సురేష్ కూడా నియోజకవర్గంలో పర్యటించడం లేదని టాక్ నడుస్తోంది. గెలిచిన నాటి నుంచి కూడా సురేష్‌ను అనేక వివాదాలు వెంటాడుతున్నాయి. ఈయన రాజకీయాలు తాడికొండ ప్రాంతానికే పరిమితమయ్యాయి అనే వారు లేకపోలేదు. ఎంపీగా పార్లమెంట్‌లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తన గళం వినిపించడంలో విఫలమయ్యారని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. ఈ వివాదాలతో విసిగిపోయిన ఎంపీ నందిగం సురేష్ వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగే అభ్యర్థులు ఎవరూ అని పార్లమెంటు పరిధిలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.. పలానా వ్యక్తి ఇక్కడ నుంచి పోటీ చేస్తారంటూ ఓ పుకారు వదిలి జనం రియాక్షన్ తెలుసుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం బాపట్లలో టిడిపి నేత మాజీ ఎంపీ పనబాక లక్ష్మి పర్యటించారు. అధిష్టానం ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో బాపట్ల నుంచి పోటీ చేస్తాననటంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. పనబాక లక్ష్మి కాంగ్రెస్ తరపున 2004, 2009లో బాపట్ల ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆమె కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. తిరుపతి ఉపఎన్నికల్లో టిడిపి టికెట్‌పై పోటీ చేసిన ఆమె ఓడిపోయారు. ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేయాలనే అంశంపై అనుచరులతో చర్చించి బాపట్ల సేఫ్ నియోజకవర్గంగా ఆమె భావిస్తున్నారు. ఇందులో భాగంగానే బాపట్లలో పర్యటించిన ఆమె అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధమని ప్రకటించారు.

# కలెక్టర్ సంతకం ఫోర్జరీ...

కర్నూలు, మే 23, నంద్యాల జిల్లాలో భూబకాసురుల ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయి. తాజాగా జిల్లా కలెక్టర్ సంతకాన్నే ఫోర్జరీ చేసి భూమిని కాజేసేందుకు పన్నాగం పన్నారు. మహానంది మండలం యు.బొల్లవరం గ్రామంలోని సర్వే నంబర్ -486 లో వక్ఫ్ బోర్డుకు సంబంధించి 2.86 ఎకరాల భూమి ఉంది. దాదాపు రూ. 80 లక్షల వరకు విలువ ఉండే ఈ స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నించారు. సదరు భూమిని వక్ఫ్ బోర్డు పరిధి నుండి తొలగించినట్లు పత్రాలు తయారు చేసి వాటిపై జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ ఫోర్జరీ సంతకంతో ఉత్తర్వులు తయారు చేశారు. ఆ భూమిని అందులో పట్టా భూమిగా చూపించారు. అయితే ఫోర్జరీ సంతకాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తన సంతకం ఫోర్జరీ కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు కలెక్టర్. సంబంధిత వ్యక్తులపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మహానంది తహశీల్దారు జనార్ధన్ శెట్టి ఆదివారం ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంలో సూత్రధారులు ఎవరనేది పోలీసులు ఆరా తీస్తున్నారు. ‘వక్ఫ్ బోర్డు భూమిని ప్రొహిబిటరీ ప్రాపర్టీస్ నుండి కలెక్టర్ తొలగించినట్లు ఫోర్జరీ ఉత్తర్వులు వచ్చాయి. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. కలెక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయమని ఆదేశించారు. ఫోర్జరీ ఉత్తర్వుల కాపీతో పోలీసులు ఫిర్యాదు చేశాం. ఈ కేసుపై రెవెన్యూ, పోలీసుల విచారణ సాగుతోంది. దర్యాప్తు అనంతరం నిందితులు ఎవరో తెలుస్తుంది’ అని మహానంది తహశీల్దార్ జనార్ధన్ శెట్టి తెలిపారు’వక్ఫ్ బోర్డు భూమిని కన్వర్షన్ చేయమని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించి సంబంధిత ఉత్తర్వులతో ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఉత్తర్వులు తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నాం. త్వరలోనే ఫోర్జరీ ఉత్తర్వులు తయారు చేసిన సూత్రధారులను, పాత్రధారులను పట్టుకుంటాం’ అని మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లాలోని కొత్త శానంబట్లలో ఉన్నట్లుండి గడ్డివాములకు నిప్పంటుకోవడం, ఇళ్లలో బట్టలు తగలబడిపోవడం, ఒకానొక సమయంలో తాళం వేసిన ఇంట్లలోని బీరువాలకు మంటలు అంటుకోవడం సంచలనంగా మరింది. విరూపాక్ష సినిమా రిలీజ్ కావడం అలాంటి సీన్లే ఇక్కడ కనిపించడంతో అంతా కంగారు పడ్డారు. ఊరికేదో అరిష్టం జరిగిందని భయపడిపోయారు. వరుసగా జరుగుతున్న ఘటనలపై పోలీసులు ఫోకస్ పెట్టారు. అసలు కొత్త శానంబట్లలో ఏం జరుగుతుందోనని స్పెషల్ టీం ఏర్పాటు చేశారు. ప్రత్యేక బృందం చేసిన దర్యాప్తులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వివరాలను ఏఎస్పీ వెంకట రావు తెలిపారు.ఈ ఘటనలకు కొత్త శానంబట్ల గ్రామానికి చెందిన ఓ 19 ఏళ్ల అమ్మాయే కారణమని షాక్ ఇచ్చారు. పిల్లపాలెం కీర్తిగా గుర్తించినట్లు వెల్లడించారు. తల్లి ప్రవర్తన నచ్చకపోవడమే ఇందుకు ప్రధాన కారణం అని చెప్పారు. తల్లి ప్రవర్తనను మార్చేందుకు ఇలాంటి పనులు చేసిందని.. వారి బంధువుల ఇళ్లలో అగ్గి పుల్లలు గీసి పడేస్తూ.. ఘటనలకు పాల్పడినట్లు తెలిపారు. ముందుగా గడ్డివాము కాల్చి వేసిందని.. ఈ అగ్ని ప్రమాదాల్లో ఎలాంటి రసాయనాన్ని వినియోగించలేదని తెలిపారు. ఇందులో ఎలాంటి తాంత్రిక శక్తిని వినియోగించలేదని స్పష్టం చేశారు. మూఢనమ్మకాలను నమ్మకండని ప్రజలకు సూచించారు.

## జూన్ 30వరకు ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాల్లో మార్పులు

తిరుమల, మే 23, రుమలలో భక్తుల రద్దీ పెరగడంతో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్య భక్తుల సౌలభ్యం కోసం జూన్ 30 వరకు ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాల్లో మార్పులు చేసినట్లు ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. వేసవి సెలవుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. సర్వదర్శనానికి సుమారు 30 నుంచి 40 గంటల సమయం పడుతోంది. దీంతో సామాన్య భక్తుల సౌలభ్యం కోసం ఆర్జితసేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేసినట్లు టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి తెలిపారు. కోవిడ్ ముప్పు పూర్తిగా తొలగిపోవడం, వేసవి సెలవుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ రోజురోజుకూ అనూహ్యంగా పెరుగుతోంది. సర్వదర్శనం భక్తులకు దాదాపు 30 నుంచి 40 గంటల సమయం పడుతోంది. శుక్ర, శని, ఆదివారాల్లో భక్తులు వేచి ఉండే సమయం ఇంకా ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో సామాన్యభక్తుల సౌలభ్యం కోసం జూన్ 30వ తేదీ వరకు స్వామివారి సేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్టు టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్ర, శని, ఆదివారాల్లో సుప్రభాత సేవకు విచక్షణ కోటాను రద్దు చేసినట్లు వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. దీంతో 20 నిమిషాల సమయం ఆదా అవుతుందన్నారు. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. తద్వారా 30 నిమిషాల సమయం ఆదా అవుతుందని తెలిపారు. శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని స్పష్టం చేశారు. కేవలం స్వయంగా వచ్చే వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని తెలిపారు. దీని వల్ల ప్రతిరోజు మూడు గంటల సమయం ఆదా అవుతుందన్నారు. క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేచి ఉండే వేలాది మంది సామాన్య భక్తులకు ఈ నిర్ణయాల వల్ల త్వరితగతిన స్వామివారి దర్శనం అవుతుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని భక్తులు, వీఐపీలు సహకరించాలని టీటీడీ ఛైర్మన్ వైవీ. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. టీటీడీ శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్ చెప్పింది. జులై, ఆగస్టు నెలల కోటా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను ఈనెల 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. బుధవారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్ టికెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. భక్తులు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ .తినిలో దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది.

# రోగనిరోధక శక్తిని బలపరిచే మరియు బిపి మరియు కొలెస్ట్రాల్ సమస్యను అంతం చేసే ఇన్ఫ్యూషన్!



ప్రస్తుత కాలంలో ఒకరి రోగనిరోధక శక్తి చాలా ముఖ్యమైనది. కరోనా వైరస్ యొక్క ప్రభావం రోజురోజుకు పెరుగుతూనే ఉన్నందున, మన రోగనిరోధక శక్తిని బలంగా ఉంచవలసి వస్తుంది. దీని కోసం వారు వివిధ ఆహారాలు, పానీయాలు మరియు కొందరు డాక్టర్ సూచించిన మాత్రలు తీసుకుంటున్నారు. కానీ మన పూర్వీకులు ప్రాచీన కాలం నుండి శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు కొన్ని టింక్చర్లను తాగారు. నేటి తరం ఆ మాత్రలు తాగితే, శరీరం యొక్క రోగనిరోధక శక్తి బలపడుతుంది మరియు మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.మన పూర్వీకులు మంచి ఆరోగ్యం కోసం వంటగదిలో బెరడు, వెల్లుల్లి, గ్రామ్ మరియు అల్లంతో కషాయాలను తయారు చేసి త్రాగేవారు. వీటిలో ముఖ్యమైనది ఓమం. మనలో చాలామంది ఎంద్రకాయలు జీర్ణక్రియకు మాత్రమే మంచివి అని అనుకుంటారు. కానీ మనం అనుకున్నదానికంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయి.వామ్ కషాయంమేము ఇప్పటివరకు నీటిలో వామ్ ను నానబెట్టి, ఆ నీటిని తాగాము. కానీ వామ్ అనేక విధాలుగా తినవచ్చు. దీనిని ఉడకబెట్టిన పులుసు, చపాతీలు మరియు ఇతర వంటకాలకు కూడా జోడించవచ్చు. కానీ మీరు తీపి యొక్క పూర్తి ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానితో ఒక కషాయాన్ని తయారు చేసి త్రాగాలి. వామ్ కషాయం ఎలా తయారు చేయాలో క్రింద ఇవ్వబడింది. పానకం తాగడం వల్ల ప్రయోజనాలు కూడా ఉన్నాయి. చూద్దాం ...!కొద్ది నిమిషాల్లో మీ మనస్సు నుండి ప్రతికూల ఆలోచనలను పొందడానికి ఈ యోగా ముద్ర!కొద్ది నిమిషాల్లో మీ మనస్సు నుండి ప్రతికూల ఆలోచనలను పొందడానికి ఈ యోగా ముద్ర!వామ్ కషాయం ఎలా చేయాలి?వామ్ కషాయాలను కేవలం రెండు నిమిషాల్లో తయారు చేయవచ్చు.అవసరమైనవి:× ఆమ్లెట్ - 1 టేబుల్ స్పూన్× నీరు - 1/2 లీటర్× నిమ్మకాయ - 1 (రసం తీసుకోండి)× ఆపిల్ సైడర్ వెనిగర్ - 1 టేబుల్ స్పూన్× తేనె - 1 టేబుల్ స్పూన్× పసుపు - 1 టేబుల్ స్పూన్మీకు డయాబెటిస్ ఉండకూడదా? అయితే 'ఇది' తరచుగా తాగితే సరిపోతుంది ....మీకు డయాబెటిస్ ఉండకూడదా? అయితే 'ఇది' తరచుగా తాగితే సరిపోతుంది ....రెసిపీ:× స్టౌ మీద గిన్నె ఉంచండి, అందులో నీరు పోసి వామ్ ను జోడించండి.× మీడియం వేడి మీద వేసి నీరు సగానికి తగ్గించే వరకు బాగా ఉడకబెట్టండి.× తర్వాత దాన్ని తగ్గించి ఫిల్టర్ చేయండి.× తర్వాత తేనె, నిమ్మరసం / ఆపిల్ సైడర్ వెనిగర్, పసుపు పొడి వేసి బాగా కలిపి వేడివేడిగా త్రాగాలి.ఇప్పుడు ఓమా కషాయాలను తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో చూద్దాం.గర్భిణీ స్త్రీలకు గర్భస్రావం కలిగించే ఈ 8 పండ్లను తినకుండా ఉండాలిగర్భిణీ స్త్రీలకు గర్భస్రావం కలిగించే ఈ 8 పండ్లను తినకుండా ఉండాలిరోగనిరోధక శక్తికి మంచిదివామ్ విత్తనాలలో యాంటీ మైక్రోబియల్, యాంటీ పరాసిటిక్ మరియు యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మరియు కాలానుగుణ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. ప్రతిరోజూ ఉదయం ఓమా కషాయాన్ని తాగితే, జలుబు, దగ్గు మరియు ఇతర ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండవచ్చు. కొన్ని అధ్యయనాలు వర్షాకాలంలో గులాబీ కళ్ళు లేదా కండ్లకలకలను నివారించడానికి వామ్ విత్తనాలు ఉత్తమమైనవని సూచిస్తున్నాయి. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందివామ్ విత్తనాలు అన్ని రకాల కడుపు సమస్యలను నయం చేస్తాయి. రుతు తిమ్మిరి నుండి కడుపు నొప్పి, అపానవాయువు మరియు మలబద్ధకం వరకు అన్ని సమస్యలను వామ్ ఇన్ఫ్యూషన్ ద్వారా నయం చేయవచ్చు. ఈ ఇన్ఫ్యూషన్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు జీర్ణ సమస్యలను నివారిస్తుంది.బరువు తగ్గడంవామ్విత్తనాలలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు బరువు తగ్గటమే కాకుండా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. మీరు రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఓమా కషాయాలను తీసుకున్నప్పుడు, కొవ్వు కణాలు వేగంగా కరిగిపోతాయి. ఈ పానీయం డయాబెటిస్, గుండె సమస్యలు మరియు అధిక రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.ఉబ్బసం మీకు ఉబ్బసం సమస్య ఉందా? అప్పుడు చల్లని మరియు వర్షాకాలంలో రోజూ ఓమా కషాయాలను త్రాగాలి. ఇది వాయుమార్గాల్లోని అడ్డంకులను తొలగిస్తుంది మరియు శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది.ఆర్థరైటిస్నేడు చాలా మంది ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. వారు వామ్ కషాయాన్ని తాగడం మంచిది. రోజూ వామ్ కషాయాలను తాగడం వల్ల ఆర్థరైటిస్ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుందని ఒక అధ్యయనం కనుగొంది.కాబట్టి ప్రతి రోజూ ఉదయం కాఫీ, టీ బదులు ఓమా కషాయాలను తాగి మీ ఆరోగ్యాన్ని

# ముఖంలో ముడుతలను మాయం చేయడానికి ఆముదం ఎలా ఉపయోగించాలి?

వృద్ధాప్యం అనేది అనివార్యం వయస్సైయ్యే కొద్ది వృద్ధాప్య లక్షణాలు పెరుగుతాయి. వృద్ధాప్యంతో చర్మంలో సన్నటి గీతలు మరియు ముడుతలను తెస్తుంది. ఈ చక్కటి గీతలు మరియు ముడతలు సమయానికి ముందు కనిపించడం ప్రారంభించినప్పుడు ఏమి జరుగుతుంది?మనలో ఆందోళ పెరుగుతుంది. ముఖ్యంగా ఇటువంటి చర్మ సమస్యలు చిన్న వయస్సులోనే కనబడితే, చర్మ సంరక్షణ కోసం ఇంటి నివారణలను ఉపయోగించడం ఎల్లప్పుడూ మీరు ఆశ్రయించవచ్చు ఎందుకంటే అవి మీ చర్మంపై పూర్తిగా సహజమైనవి మరియు సురక్షితమైనవి. అంతేకాకుండా, ఇంటి నివారణలు ఖర్చుతో కూడుకున్నవి కావు, అంటే చాలా చౌకైనవి. ఇంటి నివారణల గురించి తెలుసుకోవాలంటే, చర్మ సంరక్షణ కోసం, ముఖ్యంగా ముడతలు మరియు చక్కటి గీతలు వదిలించుకోవడానికి మీరు ఎప్పుడైనా ఆముదం ఉపయోగించటానికి ప్రయత్నించారా? 1. పచ్చి ఆముదం 1. పచ్చి ఆముదం ఆముదం తేమ, హైడ్రేటింగ్ మరియు చర్మం సాగే లక్షణాలు చర్మంలో ముడుతలు లేకుండా చేయడానికి ఉత్తమ ఎంపికలలో ఒకటిగా చేస్తాయి. కావల్సినవి 2 టేబుల్ స్పూన్లు ఆముదం ఎలా చెయ్యాలి మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. పూర్తిగా పొడిగా ఉంచండి. ఒక గిన్నెలో కొంత ఆముదం జోడించండి. అందులో కాటన్ బంతిని ముంచి, ఎంచుకున్న ప్రదేశానికి వర్తించండి. ఎంచుకున్న ప్రదేశంలో కొన్ని నిమిషాలు మెత్తగా రుద్దండి, తరువాత దానిని కడగాలి. నిద్రపోయే ముందు రోజుకు ఒకసారి దీన్ని రిపీట్ చేయండి. సన్ టాన్ (చేతుల నలుపు) తొలగించే సాధారణ హోమ్ రెమెడీస్సన్ టాన్ (చేతుల నలుపు) తొలగించే సాధారణ హోమ్ రెమెడీస్ 2. ఆముదం ఌ కలబంద 2. ఆముదం ఌ కలబంద కలబంద మరియు ఆముదం సమానంగా తీసుకుని చర్మానికి వర్తించినప్పుడు, మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు దాని యాంటీగేజింగ్ లక్షణాలు మీ ముఖం ముడతలు మరియు ముఖంలో సన్నటి గీతలు లేకుండా ఉండేలా చేస్తుంది. కావలసినవి 1 టేబుల్ స్పూన్ ఆముదం 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ ఎలా చెయ్యాలి ఒక గిన్నెలో తాజాగా సేకరించిన అలోవెరా జెల్ మరియు ఆముదం నూనె కలపండి. బాగా కలుపు. ఎంచుకున్న ప్రదేశానికి వర్తించు మరియు సుమారు 10-15 నిమిషాలు ఉంచండి. దీన్ని కడిగి, మీ ముఖాన్ని పొడిగా ఉంచండి. రోజుకు ఒకసారి, రాత్రికి నిద్రపోయే ముందు వర్తించండి. మీ వద్ద ఈ 'ఒక పదార్థం' ఉంటే చాలు, చర్మ సమస్యలు వెంటనే తొలగిపోతాయని మీకు తెలుసా?మీ వద్ద ఈ 'ఒక పదార్థం' ఉంటే చాలు, చర్మ సమస్యలు వెంటనే తొలగిపోతాయని మీకు తెలుసా? 3. ఆముదం ఌ నిమ్మ 3. ఆముదం ఌ నిమ్మ నిమ్మకాయలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి రెగ్యులర్ వాడకంతో చర్మంలో సన్నటి గీతలు మరియు ముడతల రూపాన్ని చాలా వరకు తగ్గించడంలో సహాయపడతాయి. కావలసినవి 1 టేబుల్ స్పూన్ ఆముదం 1 స్పూన్ నిమ్మరసం ఎలా చెయ్యాలి ఒక గిన్నెలో రెండు పదార్థాలను కలపండి. ముడుతలున్న ప్రదేశంలో వర్తించండి. సుమారు అరగంట పాటు అలాగే ఉంచి తరువాత కడిగేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖం మీద రోజుకు కనీసం 2-3 సార్లు రాయండి. పండుగ వేళ మీ చర్మ సౌందర్యం రెట్టింపు కావాలంటే... ఈ చిట్కాలను ఫాలో అవ్వండి... పండుగ వేళ మీ చర్మ సౌందర్యం రెట్టింపు కావాలంటే... ఈ చిట్కాలను ఫాలో అవ్వండి... 4. ఆముదం ఌ కొబ్బరి నూనె 4. ఆముదం ఌ కొబ్బరి నూనె కొబ్బరి నూనె లోతుగా చొచ్చుకుపోయే లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది మీ చర్మం లోపల లోతుగా ఉండి మరమ్మత్తు చేయడానికి వీలు కల్పిస్తుంది, తద్వారా సన్నటి గీతలు మరియు ముడతలు తగ్గుతాయి. ఇది మీ చర్మాన్ని పోషిస్తుంది మరియు హైడ్రేట్ చేస్తుంది మరియు దాని ప్రకాశాన్ని నిలుపుకుంటుంది. కావలసినవి 2 టేబుల్ స్పూన్లు ఆముదం 2 టేబుల్ స్పూన్లు కొబ్బరి నూనె ఎలా చెయ్యాలి ఈ రెండు నూనెలను ఒక గిన్నెలో కలపండి మరియు అవి ఒకదానితో ఒకటి కలిసే వరకు బాగా కలపండి. మిశ్రమంలో ఒక పత్తి బంతిని ముంచి, ఎంచుకున్న ప్రదేశంలో కొన్ని నిమిషాలు మెత్తగా రుద్దండి. సుమారు 30 నిముషాల పాటు అలాగే ఉంచాలి. మెరుగైన ఫలితాల కోసం వారానికి 4 సార్లు దీన్ని పునరావృతం చేయండి. 5. ఆముదం ఌ బాదం ఆయిల్ 5. ఆముదం ఌ బాదం ఆయిల్ బాదం నూనెలో మీ రంగు మరియు చర్మం టోన్ మెరుగుపరచడానికి సహాయపడే ఎమోలియంట్ లక్షణాలను కలిగి ఉంటుంది, తద్వారా ముడతలు మరియు సన్నటి గీతలు తొలగిపోతాయి. కావలసినవి 1 టేబుల్ స్పూన్ ఆముదం 1




స్పూన్ బాదం నూనె ఎలా చెయ్యాలి ఆముదం మరియు బాదం నూనె రెండింటినీ ఒక గిన్నెలో సమాన పరిమాణంలో కలపండి. మిశ్రమంలో ఒక పత్తి బంతిని ముంచి, ఎంచుకున్న ప్రదేశంలో కొన్ని నిమిషాలు రుద్దండి. రాత్రిపూట వదిలి, ఉదయం కడగాలి. ప్రతిరోజూ నిద్రపోయే ముందు రాత్రి ఒకసారి దీన్ని పునరావృతం చేయండి. 6. ఆముదం ఌ బ్లూబెర్రీ 6. ఆముదం ఌ బ్లూబెర్రీ ం, అ, ఌ ఇ వంటి అనేక యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లతో లోడ్ చేయబడిన బ్లూబెర్రీస్ మీకు యవ్వనంగా మరియు ప్రకాశవంతంగా కనిపించే చర్మాన్ని ఇస్తుంది, అయితే సమానంగా ఉపయోగించినప్పుడు ముడతలు మరియు సన్నటి గీతలను తగ్గిస్తుంది. మీరు వాటిని ఆముదం లేదా ఇతర ముఖ్యమైన నూనెలతో కలిపి ఉపయోగించవచ్చు. కావలసినవి 1 టేబుల్ స్పూన్ ఆముదం 1 స్పూన్ బ్లూబెర్రీ పేస్ట్ ఎలా చెయ్యాలి ఒక గిన్నెలో రెండు పదార్థాలను వేసి బాగా కలపాలి. దీన్ని మీ ముఖం మీద సమానంగా వర్తించండి మరియు అరగంట పాటు ఉండటానికి అనుమతించండి. సాధారణ నీటితో కడగాలి. మెరుగైన ఫలితాల కోసం వారానికి ఒకసారి దీన్ని పునరావృతం చేయండి. 7. ఆముదం ఌ రోజ్‌వాటర్ 7. ఆముదం ఌ రోజ్‌వాటర్ రోజ్‌వాటర్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి మీ చర్మాన్ని ఉపశమనం చేస్తాయి, తేమగా మారుస్తాయి మరియు టోన్ చేస్తాయి. అంతేకాకుండా, ఇది వృద్ధాప్య ప్రక్రియను మందగించడం ద్వారా మరియు మీ చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేయడం ద్వారా సన్నటి గీతలు మరియు ముడుతలను కూడా తగ్గిస్తుంది. కావలసినవి 1 టేబుల్ స్పూన్ ఆముదం 1 టేబుల్ స్పూన్ రోజ్‌వాటర్ ఎలా చెయ్యాలి ఒక గిన్నెలో రెండు పదార్థాలను కలపండి మరియు ఎంచుకున్న ప్రదేశంలో శాంతముగా వర్తించండి. సుమారు 15 నిమిషాలు అలాగే ఉంచండి. 15 నిమిషాల తర్వాత కడిగి, మీ ముఖాన్ని పొడిగా ఉంచండి. ముడతలు వదిలించుకోవడానికి వారానికి 3-4 సార్లు ఇలా చేయండి. 8. ఆముదం ఌ పసుపు 8. ఆముదం ఌ పసుపు శోథ నిరోధక లక్షణాలు మరియు అవసరమైన యాంటీఆక్సిడెంట్లతో లోడ్ చేయబడిన పసుపు ముడతలు, చక్కటి గీతలు, మొటిమలు లేదా ముదురు మచ్చలకు సాధారణంగా ఉపయోగించే ఇంటి నివారణలలో ఒకటి. కావలసినవి 1 టేబుల్ స్పూన్ ఆముదం 1 స్పూన్ పసుపు ఎలా చెయ్యాలి ఒక గిన్నెలో కొన్ని ఆముదం మరియు పసుపు కలపండి. బాగా కలపాలి. వృత్తాకార కదలికలో ఎంచుకున్న ప్రాంతానికి వర్తించు మరియు సుమారు 15-30 నిమిషాలు అలాగే ఉండనివ్వండి. దీన్ని కడిగి, మీ ముఖాన్ని పొడిగా ఉంచండి. కావలసిన ఫలితాల కోసం వారానికి 2-3 సార్లు వర్తించండి.

# కొద్ది నిమిషాల్లో మీ మనస్సు నుండి ప్రతికూల ఆలోచనలను పొందడానికి ఈ యోగా ముద్ర!

ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగా ముద్రలను ఆచరించడం ఉత్తమం. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక మన మానసిక స్థితిని నియంత్రిస్తాయి మరియు ప్రతికూల శక్తుల నుండి దూరంగా ఉంచుతాయి. అటువంటి ముద్రలలో ఆపాన ముద్ర ఒకటి. ఈ యోగ ముద్ర మన శరీరంలోని టాక్సిన్‌లను తొలగించి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని గురించి మరింత సమాచారం మీ కోసం. ఆపాన యోగ ముద్ర శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది, దీన్ని ఎలా చేయాలో ఇక్కడ ఉంది: రోగనిరోధక శక్తిని బలపరిచే మరియు బిపి మరియు కొలెస్ట్రాల్ సమస్యను అంతం చేసే ఇన్ఫ్యూషన్!రోగనిరోధక శక్తిని బలపరిచే మరియు బిపి మరియు కొలెస్ట్రాల్ సమస్యను అంతం చేసే ఇన్ఫ్యూషన్! ఈ యోగ ముద్ర యొక్క ప్రాముఖ్యత: ఆపాన ముద్ర అనేది పవిత్రమైన చేతి ముద్ర లేదా తాళం, ఇది శరీరం మరియు మనస్సును శుభ్రపరిచే బాధ్యత. ఈ ముద్ర మనస్సు మరియు శరీరం నుండి ప్రతికూల శక్తిని లేదా అలవాట్లను తొలగించడానికి సహాయపడుతుంది. అందుకే





రోజుకు ఒక్కసారైనా ధ్యానం, యోగా ద్వారా నిర్విషీకరణ చికిత్సలో పాల్గొనాలి. ఎంత ప్రయోజనకరం: డిటాక్సిఫికేషన్ ముద్ర శరీరాన్ని మలినాలనుండి దూరంగా ఉంచడానికి మరియు చెడు శక్తిని వదిలించుకోవడానికి మనస్సును ప్రోత్సహిస్తుంది. ఈ ముద్ర మీ ఆలోచనలు, భావాలు లేదా మీ జీవితం నుండి మీరు తొలగించాలనుకుంటున్న సంఘటనలను వదిలించుకోవడానికి, అలాగే మీ కొన్ని హానికరమైన ప్రవర్తనలను తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. మీకు డయాబెటిస్ ఉండకూడదా? అయితే 'ఇది' తరచుగా తాగితే సరిపోతుంది ....మీకు డయాబెటిస్ ఉండకూడదా? అయితే 'ఇది' తరచుగా తాగితే సరిపోతుంది .... మూత్ర సమస్యలు, మలబద్ధకం, ఉబ్బరం, హేమోరాయిడ్స్, వాంతులు మరియు విశ్రాంతికి చికిత్స చేయడానికి ఈ ముద్ర ఉపయోగపడుతుందని పరిశోధన రుజువు చేసింది. ఇది రుతు నొప్పి మరియు రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అదనంగా, ఈ ముద్ర కాలేయ పనితీరును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ అపాన ముద్ర ఏ విధమైన నిర్విషీకరణ లేదా శుద్ధీకరణ ప్రక్రియలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. రోజులో ఎప్పుడైనా టీవీ చూసేటప్పుడు, పుస్తకం చదివేటప్పుడు లేదా మంచం మీద పడుకునేటప్పుడు దీనిని ప్రాక్టీస్ చేయవచ్చు. మీ శరీరంలోని మలినాలను తొలగించడానికి విశ్రాంతి తీసుకోవడం మరియు పుష్కలంగా నీరు త్రాగటం చాలా ముఖ్యం. బ గర్భిణీ స్త్రీలకు గర్భస్రావం కలిగించే ఈ 8 పండ్లను తినకుండా ఉండాలిగర్భిణీ స్త్రీలకు గర్భస్రావం కలిగించే ఈ 8 పండ్లను తినకుండా ఉండాలి స్టాంపింగ్: ప్రశాంతమైన స్థలాన్ని కనుగొనండి. పడుకోండి, కూర్చోండి లేదా సురక్షితమైన మరియు సహాయక స్థితిలో నిలబడండి. బొటనవేలును కలిసినప్పుడు రింగ్ వేలు మరియు మధ్య వేలిని ఆపాన ముద్రలోకి ఏర్పరుస్తుంది. నెమ్మదిగా, లోతైన శ్వాస తీసుకోవడంపై దృష్టి పెట్టండి.

# మంచి సిల్కీ అండ్ షైనీ హెయిర్ కోసం పెరుగుతో హెయిర్ మాస్క్ వేసుకోండి..

మంచి మృదువైన మెరిసే జుట్టు పొందడానికి ఎవరు ఇష్టపడరు. ఈ రోజు మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే, మంచి ఇంటి నివారణల కంటే గొప్పది ఏదీ లేదు. రసాయన ఉత్పత్తులకు బదులుగా, మీ జుట్టు నునుపుగా మరియు మెరిసేలా చేయడానికి మంచి పెరుగు సరిపోతుంది. పెరుగు అనేది ఒక సహజ పదార్థం, ఇది ప్రతి ఇంటిలో సులభంగా లభిస్తుంది మరియు మీ జుట్టుకు గొప్ప ఫలితాలను ఇస్తుంది. పెరుగును జుట్టు మీద మాత్రమే పూస్తే సరిపోతుంది. సుమారు 30 నిమిషాల తరువాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. మృదువైన మరియు మెరిసే జుట్టును ఇచ్చే ఇంటి నివారణ ఇది. పెరుగు మరియు మరికొన్ని చిన్న పదార్థాలు కలిపినప్పుడు, జుట్టులో అద్భుత మార్పు జరుగుతుంది. కాబట్టి, మీ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా ఉంచడానికి, మేము కొన్ని పెరుగు హెయిర్ మాస్క్‌లను ఇక్కడ పరిచయం చేస్తున్నాము. నిమ్మ, తేనె మరియు పెరుగు నిమ్మ, తేనె మరియు పెరుగు రెండు టేబుల్ స్పూన్ల పెరుగు, కొన్ని చుక్కల నిమ్మరసం మరియు ఒక టీస్పూన్ తేనె వేసి బాగా కలపాలి. అన్ని పదార్థాలు వేసి పేస్ట్ తయారు చేసుకోండి. ఈ హెయిర్ మాస్క్ ను హెయిర్ ఫోలికల్స్ మరియు హెయిర్ ఫోలికల్స్ మీద అప్లై చేసి జుట్టును ఒక గుడ్డతో కప్పండి. 30 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోండి. మీ థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యంగా ఉండటానికి మీరు తినవలసిన సాధారణ ఆహారాలు ఏమిటో మీకు తెలుసా?మీ థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యంగా ఉండటానికి మీరు తినవలసిన సాధారణ ఆహారాలు ఏమిటో మీకు తెలుసా? తేనె, ఆలివ్ ఆయిల్, పెరుగు తేనె, ఆలివ్ ఆయిల్, పెరుగు అర కప్పు పెరుగును మూడు టీస్పూన్ల తేనె మరియు రెండు టేబుల్ స్పూన్ల



ఆలివ్ నూనెతో కలపండి. నెత్తిమీద, జుట్టు మీద రాయండి. 30 నిమిషాలు ఆరనివ్వండి, ఆపై మీ జుట్టును తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి ఒకసారి ప్రయత్నించండి మరియు మీరు మీ జుట్టులో మార్పును చూడవచ్చు. జుట్టు నుండి చెమట వాసన, దుర్వాసన వదిలించుకోవటానికి సులభ చిట్కాలు ఇక్కడ ఉన్నాయిజుట్టు నుండి చెమట వాసన, దుర్వాసన వదిలించుకోవటానికి సులభ చిట్కాలు ఇక్కడ ఉన్నాయి తేనె, కొబ్బరి నూనె మరియు పెరుగు తేనె, కొబ్బరి నూనె మరియు పెరుగు రెండు టేబుల్ స్పూన్ల పెరుగు తీసుకొని ఒక టీస్పూన్ తేనె మరియు కొబ్బరి నూనె జోడించండి. దీన్ని బాగా కలపండి మరియు జుట్టు మీద రాయండి. మీ తలను కొద్దిసేపు మసాజ్ చేసి, ఆపై అరగంట పాటు వదిలి, తరువాత శుభ్రం చేసుకోండి. మీ తెల్ల జుట్టు సహజంగా నల్లగా మారాలంటే.. ఈ టీ రెగ్యులర్ గా తీసుకోండి..మీ తెల్ల జుట్టు సహజంగా నల్లగా మారాలంటే.. ఈ టీ రెగ్యులర్ గా తీసుకోండి.. ఆలివ్ ఆయిల్, తేనె, కలబంద, పెరుగు ఆలివ్ ఆయిల్, తేనె, కలబంద, పెరుగు ఒక టేబుల్ స్పూన్ పెరుగు తీసుకొని రెండు టేబుల్ స్పూన్ల కలబంద జెల్ జోడించండి. ఇప్పుడు ఈ మిశ్రమానికి ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్ మరియు ఒక టీస్పూన్ తేనె జోడించండి. పదార్థాలను సరిగ్గా కలపండి మరియు జుట్టు మీద వర్తించండి. 20 నిమిషాల తరువాత, షాంపూతో జుట్టును బాగా కడగాలి. పెరుగు మరియు గుడ్లు పెరుగు మరియు గుడ్లు నాలుగు టేబుల్‌స్పూన్ల పెరుగులో ఒక గుడ్డు పోసి బాగా కలపాలి. జుట్టు మరియు నెత్తిమీద రాయండి. 30 నిమిషాలు ఆరనివ్వండి, ఆపై మీ జుట్టును బాగా కడగాలి. ఉత్తమ ఫలితాల కోసం నెలకు ఒకసారి ఈ మిశ్రమాన్ని వర్తించండి. గుడ్లు, కొబ్బరి నూనె, స్ట్రాబెర్రీ, పెరుగు గుడ్లు, కొబ్బరి నూనె, స్ట్రాబెర్రీ, పెరుగు ఒక గిన్నెలో పెరుగు, కొబ్బరి నూనె మరియు స్ట్రాబెర్రీలను తీసుకోండి. వాటిని కలపండి. ఈ పేస్ట్ ను జుట్టు మీద పూయండి మరియు ఒక గుడ్డతో కప్పండి. కొద్దిసేపటి తరువాత, సహజమైన షాంపూతో కడగాలి. ఉత్తమ ఫలితాల కోసం ప్రతి రెండు వారాలకు వర్తించండి. పెరుగు మరియు క్వినోవా పెరుగు మరియు క్వినోవా క్వినోవా మీ జుట్టును రిపేర్ చేయడానికి సహాయపడే శక్తివంతమైన పదార్థం. చక్కని పేస్ట్ చేయడానికి పెరుగు మరియు క్వినోవా మిశ్రమాన్ని జోడించండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మీద అప్లై చేసి కొద్దిసేపు ఉంచండి. సుమారు 30 నిమిషాల తర్వాత జుట్టు శుభ్రం చేసుకోండి. పెరుగు మరియు ఉల్లిపాయ రసం పెరుగు మరియు ఉల్లిపాయ రసం రెండు టేబుల్‌స్పూన్ల మందపాటి పెరుగు తీసుకొని 5-6 టేబుల్‌స్పూన్ల ఉల్లిపాయ రసంతో కలపాలి. దీన్ని నెత్తిమీద, జుట్టు మీద పూసి సుమారు 40 నిమిషాలు అలాగే ఉంచండి. తరువాత, షాంపూతో కడగాలి. ఆరోగ్యకరమైన జుట్టు కోసం వారానికి ఒకసారి దీన్ని పునరావృతం చేయండి. ఆలివ్ ఆయిల్, మెంతి మరియు పెరుగు ఆలివ్ ఆయిల్, మెంతి మరియు పెరుగు ఒక గిన్నెలో 5-6 టేబుల్ స్పూన్ల పెరుగు తీసుకొని 1 టీస్పూన్ మెంతి పొడి కలపాలి. పావు కప్పు నీరు పోసి 1-2 టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ జోడించండి. అప్పుడు, 2 గంటల తరువాత, ఈ మిశ్రమాన్ని మీ జుట్టు మరియు నెత్తిపై రాయండి. 20-30 నిమిషాలు ఒక గుడ్డతో తలను కప్పండి. అప్పుడు షాంపూతో మీ తల కడగాలి.

# కోహ్లి ఒక్కడితోనే వేగలేకుంటే మరొకరు తయారయ్యారు.. ప్రపంచ దేశాల్లో వణుకు..!



ప్రస్తుత జమానాలో ప్రపంచ క్రికెట్ దేశాలకు సింహస్వప్నంగా ఉన్న టీమిండియా బ్యాటర్ ఎవరంటే..? అందరూ ముక్తకంఠంతో విరాట్ కోహ్లి పేరు చెప్తారు. అయితే ఐపీఎల్-2023 తర్వాత సీన్ మారనుంది.అంతర్జాతీయ క్రికెట్ ఆడే దేశాలకు కోహ్లితో పాటు మరో టీమిండియా ఆటగాడి నుంచి ప్రమాదం పొంచి ఉంది. అతని పేరే శుభ్‌మన్ గిల్. ఈ టీమిండియా యంగ్ సెన్సేషన్ ప్రస్తుతం కోహ్లితో సమానంగా చెలరేగుతూ, ప్రపంచ దేశాల బౌలర్లకు ఛాలెంజ్ విసురుతున్నాడు.ఆ ఫార్మాట్, ఈ ఫార్మట్ అన్న తేడా లేకుండా వీరిద్దరు పోటీపడి మరీ పరుగులు సాధిస్తున్నారు. సెంచరీలు చేసే విషయంలోనూ వీరి మధ్య పోటీ ఏ మాత్రం తగ్గడం లేదు. నువ్వు కొడితే, నేను కొడతా అన్నట్లు వీరి మధ్య పోటీ సాగుతుంది. ఈ ఏడాది వీరిద్దరు ఒకే మ్యాచ్‌లో మూడు సార్లు సెంచరీలు బాదడమే ఇందుకు ఉదాహరణ. అలాగే వీరు ఈ క్యాలెండర్ ఇయర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లతో పాటు ఐపీఎల్‌లోనూ సెంచరీలు సాధించారు.కోహ్లి-గిల్ ప్రస్తుత ఫామ్ చూసి ప్రపంచ దేశాల బౌలర్లు వణికిపోతున్నారు. ఇన్ని రోజులు ఒక్క కోహ్లితోనే వేగలేకపోయాము.. ఇప్పుడు మరొకరు తయారయ్యారని అనుకుంటున్నారు. హేమాహేమీ బౌలర్లు సైతం వీరిద్దరి కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు. అందరి కంటే ముందు టీమ్ ఆస్ట్రేలియాలో గుబులు మొదలైంది. జూన్ 7 నుంచి జరుగబోయే డబ్ల్యూటీసీ ఫైనల్లో వీరిని ఎలా కట్టడి చేయాలో అర్థం కాక వారు తలలు పట్టుకుంటున్నారు.కోహ్లి, గిల్ భీకర ఫామ్ చూసి వారు హడలెత్తిపోతున్నారు. ఐపీఎల్ 2023లో ఇద్దరు వరుస మ్యాచ్‌ల్లో సెంచరీలు చేసిన వైనాన్ని చూసి ఆసీస్ బౌలర్లు భయభ్రాంతులకు గురవుతున్నారు. కోహ్లితో పోలిస్తే




వారు ఎక్కువగా గిల్ విషయంలో భయపడుతున్నారు. కోహ్లి ఎలా ఆడతాడో వారికి ఓ అవగాహణ ఉంది. అదే గిల్ విషయంలో వారికి ఆ అవగాహణ? లేదు. ఇందు కోసం ఆసీస్ మేనేజ్‌మెంట్ ఇటీవలి కాలంలో గిల్ ఆడిన ఇన్నింగ్స్‌ల వీడియోలను ఆటగాళ్లకు అందుబాటులోకి తెచ్చినట్లు సమాచారం.

# శివమ్ దూబేతో బహుపరాక్..!




ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఏమాత్రం అంచనాలు లేకుండా అద్భుతాలు చేస్తున్న ఆటగాళ్ల జాబితాలో సీఎస్‌కే మిడిలార్డర్ బ్యాటర్ శివమ్ దూబే ముందువరుసలో ఉన్నాడు.ఈ ఎడమ చేతి వాటం విధ్వంసకర వీరుడు ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 38.50 సగటున 160.42 స్ట్రయిక్ రేట్‌తో 3 అర్ధసెంచరీల సాయంతో 385 పరుగులు చేశాడు. కేవలం 12 ఇన్నింగ్స్‌ల్లో 12 ఫోర్లు, 33 సిక్సర్లు బాదిన దూబేతో ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా నేటి క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో గుజరాత్‌కు తిప్పలు తప్పవు.గతంలో ఎన్నడూ లేనంత భయంకరంగా ఆడుతున్న దూబే విషయంలో హార్ధిక్ సేన ఏమాత్రం అలక్ష్యంగా వ్యవహరించినా మూల్యం చెల్లించుకోక తప్పదు. బ్యాట్‌తో పాటు బంతితోనూ చెలరేగే సత్తా ఉన్న దూబే.. నేటి (మే 23) మ్యాచ్‌లో గుజరాత్ పాలిట ప్రమాదకారిగా దాపురించవచ్చు. నేటి మ్యాచ్‌లో దూబే మరో 3 సిక్సర్లు బాదితే, ఓ సీజన్‌లో సీఎస్‌కే తరఫున అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కుతాడు.సీఎస్‌కే తరఫున ఓ సీజన్‌లో అత్యధిక సిక్సర్ల రికార్డు షేన్ వాట్సన్ పేరిట ఉంది. వాట్సన్ 2018 సీజన్‌లో అత్యధికంగా 35 సిక్సర్లు బాదాడు. వాట్సన్ తర్వాత అంబటి రాయుడు (2018లో 34 సిక్సర్లు), డ్వేన్ స్మిత్ (2014లో 34), శివమ్ దూబే (2023లో 33), ధోని (2018లో 30) ఓ సీజన్‌లో సీఎస్‌కే తరఫున అత్యధిక సిక్సర్లు బాదిన వారిలో ఉన్నారు.ఇదిలా ఉంటే, చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా ఇవాళ జరుగబోయే క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో గుజరాత్, సీఎస్‌కే జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి 7: 30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో ఏ జట్టు ఓడినా తదుపరి వెళ్లేందుకు మరో ఛాన్స్ ఉంటుంది. లక్నో-ముంబై జట్ల మధ్య రేపు (మే 24) జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో విజేతతో ఇవాళ ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2లో (మే 26) తలపడుతుంది. ఆ మ్యాచ్‌లో విజేత.. ఇవాళ జరిగే మ్యాచ్‌లో విజేతతో ఫైనల్స్‌లో (మే 28) తలపడుతుంది.

# పతిరణపై ధోని కామెంట్లు! మండిపడ్డ మలింగ.. ఎంఎస్ కరెక్ట్ అన్న లంక మరో పేసర్!




అూఐ: మతీశ పతిరణ.. 'బేబీ మలింగ'గా పేరొందిన ఈ శ్రీలంక బౌలర్.. ఐపీఎల్-2023లో చెన్నై సూపర్ కింగ్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడనడంలో సందేహం లేదు.తన వైవిధ్యమైన టెక్నిక్‌తో బ్యాటర్లను తిప్పలు పెట్టే 20 ఏళ్ల పతిరణ.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 15 వికెట్లు తీశాడు.ముఖ్యంగా జట్టుకు అవసరమైన సమయంలో డెత్ ఓవర్లలో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. వరుస అవకాశాలు ఇచ్చిన సీఎస్‌కే కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో పతిరణను ఉద్దేశించి ధోని చేసిన వ్యాఖ్యలను.. లంక మాజీ స్టార్ లసిత్ మలింగ ఖండించగా.. మరో లంక పేసర్ చమిందా వాస్ మాత్రం భిన్నంగా స్పందించాడు.టెస్టులు ఆడొద్దుబేబీ మలింగ గురించి ధోని మాట్లాడుతూ.. పతిరణ పరిమిత ఓవర్ల క్రికెట్‌కే పరిమితం కావాలని.. టెస్టు క్రికెట్‌కు దూరంగా ఉండాలని సూచించాడు. వన్డేలు, టీ20లకు మాత్రమే లంక అతడి సేవలను ఉపయోగించుకోవాలని సూచన చేశాడు. గాయాల బారిన పడితే కెరీర్ ప్రమాదంలో పడుతుందన్న ఉద్దేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు.ధోని వ్యాఖ్యలు ఖండించిన మలింగఅయితే, మలింగ మాత్రం ఈ విషయంలో ధోనిని వ్యతిరేకించాడు. గాయాలకు భయపడి టెస్టు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం లేదని.. సంప్రదాయ క్రికెట్ ఆడితేనే టెక్నిక్ మెరుగుపడుతుందని పేర్కొన్నాడు. తాను కూడా టెస్టులు ఆడిన వాడినేనని.. ధోని గనుక సీరియస్‌గానే ఆ వ్యాఖ్యలు చేసి ఉంటే అవి ఆమోద నీయం కాదంటూ ఖండించాడు. కానీ, చమింద వాస్ మాత్రం ధోని వ్యాఖ్యలకు మద్దతు తెలిపాడు. ''పతిరణ లాంటి బౌలర్లను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. అతడి లాంటి వైవిధ్యమైన, ప్రత్యేకమైన యాక్షన్ కలిగిన బౌలర్ ఒకవేళ అన్ని ఫార్మాట్లలో ఆడితే ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.నాలుగు ఓవర్లు బౌలింగ్ చేస్తే పెద్దగా భారం పడదు. అంతకంటే ఎక్కువసేపు రోజుల తరబడి బౌల్ చేయాలంటే సమస్యలు తప్పవు. ధోని మాటలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నా" అని పేర్కొన్నాడు.

# ఇంగ్లండ్‌కు బయల్దేరిన టీమిండియా.. కోహ్లి, అశ్విన్ లేకుండానే..!

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్ మ్యాచ్ (జూన్ 7-11 వరకు లండన్‌లోని కెన్నింగ్‌స్టన్ ఓవల్) కోసం 20 మంది సభ్యులతో కూడిన భారత బృందం (మొదటి బ్యాచ్) ఇవాళ (మే 23) ఉదయం ఇంగ్లండ్‌కు బయల్దేరింది.ఈ బృందంలో కోచ్ రాహుల్ ద్రవిడ్, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, స్టాండ్ బై ప్లేయర్ ముకేశ్ కుమార్, నెట్ బౌలర్లు ఆకాశ్‌దీప్, పుల్కిత్ నారంగ్‌లతో పాటు సహాయ సిబ్బంది ఉన్నారు. డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం ఎంపిక చేసిన టీమిండియాలో ఉండి, ఐపీఎల్-2023 నుంచి నిష్క్రమించిన జట్లలోని కీలక సభ్యులు విరాట్ కోహ్లి, రవిచంద్రన్ అశ్విన్‌లు రేపు (మే 24) లండన్‌కు బయల్దేరతారని క్రిక్‌బజ్ తెలిపింది.ఇంగ్లండ్‌లోని పరిస్థితులకు అలవాటు పడేందుకు టీమిండియా ఫస్ట్ బ్యాచ్ రెండు వారాల ముందుగానే లండన్‌కు బయల్దేరింది. మిగతా భారత బృందం దశల వారీగా ఇంగ్లండ్‌కు వెళ్తుంది. కెప్టెన్ రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్, అజింక్య రహానే, శుభ్‌మన్ గిల్, మహ్మద్ షమీ ఐపీఎల్ 2023 ముగిసాక (మే 31 లోపు) ఇంగ్లండ్‌కు బయల్దేరతారని సమాచారం.పుజారా అక్కడే..టీమిండియా స్టార్ టెస్ట్ ప్లేయర్ చతేశ్వర్ పుజారా ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరుకున్నాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్ 2లో పాల్గొనేందుకు అతను చాలా రోజుల కిందటే అక్కడికి వెళ్లాడు. ఆ టోర్నీలో పుజారా ససెక్స్ టీమ్‌కు సారధ్యం వహిస్తున్నాడు.ఉమేశ్ యాదవ్, ఉనద్కత్ ఫిట్..ఐపీఎల్ 2023 సందర్భంగా గాయాల బారిన పడిన ఉమేశ్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్ ఫిట్‌గా ఉన్నారని సమాచారం. వీరు కూడా కోహ్లి అండ్ కో తో పాటు లండన్ ఫ్లయిట్ ఎక్కనున్నట్లు తెలుస్తోంది.



# శ్రీజ, శరత్ కమల్ పరాజయం

దర్బన్: ప్రపంచ టేబుల్ టెన్నిస్ (టీటీ) చాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ విభాగంలో భారత జాతీయ చాంపియన్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాటం ముగిసింది.సింగిల్స్‌తోపాటు డబుల్స్ విభాగంలోనూ శ్రీజ ఇంటిదారి పట్టింది.సోమవారం జరిగిన సింగిల్స్ రెండో రౌండ్‌లో ప్రపంచ 112వ ర్యాంకర్ శ్రీజ 2-11, 4-11, 2-11, 4-11తో ప్రపంచ పదో ర్యాంకర్ యింగ్ హాన్ (జర్మనీ) చేతిలో ఓడిపోయింది. డబుల్స్ రెండో రౌండ్‌లో శ్రీజ-దియా చితాలె (భారత్) జోడీ 8-11, 8-11, 11-13తో సన్ యింగ్షా-వాంగ్ మాన్యు (చైనా) ద్వయం చేతిలో ఓటమి పాలైంది.పురుషుల సింగిల్స్‌లో భారత వెటరన్ స్టార్, 40 ఏళ్ల ఆచంట శరత్ కమల్ రెండో రౌండ్‌లో 4-11, 11-13, 8-11, 10-12తో లీ సాంగ్ సు (దక్షిణ కొరియా) చేతిలో ఓడిపోయాడు. పురుషుల డబుల్స్‌లో శరత్ కమల్-సత్యన్ (భారత్) జోడీ.. మిక్స్‌డ్ డబుల్స్‌లో మనిక బత్రా-సత్యన్ (భారత్) జోడీ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాయి.అర్జున్ ఖాతాలో మూడో 'డ్రా'షార్జా మాస్టర్స్ అంతర్జాతీయ చెస్ టోర్నీలో తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ మూడో 'డ్రా' నమోదు చేశాడు. షాంట్ సర్గ్‌సియాన్ (అర్మేనియా)తో సోమవారం జరిగిన



ఆరో రౌండ్ గేమ్‌ను అర్జున్ 34 ఎత్తుల్లో 'డ్రా'గా ముగించాడు.ఈ టోర్నీలో రెండు గేముల్లో గెలిచి, మూడు గేమ్‌లను 'డ్రా' చేసుకొని, మరో గేమ్‌లో ఓడిన అర్జున్ 3.5 పాయింట్లతో 18వ ర్యాంక్‌లో ఉన్నాడు. భారత్‌కే చెందిన గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద, నిహాల్ సరీన్, ఆర్యన్ చోప్రా నాలుగు పాయింట్లతో ఉమ్మడిగా రెండో ర్యాంక్‌లో ఉన్నారు.


# ఐదేళ్ల తర్వాత అంతర్జాతీయ టైటిల్.. చాంపియన్ సమీర్ వర్మ




ఐదేళ్ల తర్వాత భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ సమీర్ వర్మ తన కెరీర్‌లో మరో అంతర్జాతీయ టైటిల్‌ను సాధించాడు. స్లొవేనియా ఓపెన్ ఇంటర్నేషనల్ చాలెంజ్ టోర్నీలో సమీర్ వర్మ విజేతగా నిలిచాడు. ఫైనల్లో సమీర్ వర్మ 21-18, 21-14తో సు లి యాంగ్ (చైనీస్ తైపీ)పై నెగ్గాడు. విజేతగా నిలిచిన సమీర్ కు 1200 డాలర్ల (రూ. 99 వేలు) ప్రైజ్‌మనీ దక్కింది.చివరిసారి సమీర్ వర్మ 2018లో సయ్యద్ మోదీ సూపర్-300 టోర్నీలో టైటిల్ సాధించాడు. ఇక టోర్నీలో సిక్కి రెడ్డి- రోహన్ కపూర్ జోడీ మిక్స్‌డ్ డబుల్స్‌లో రజతం సాధించారు.షార్జా మాస్టర్స్ అంతర్జాతీయ చెస్ టోర్నీలో తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ మూడో 'డ్రా' నమోదు చేశాడు. షాంట్ సర్గ్‌సియాన్ (అర్మేనియా)తో సోమవారం జరిగిన ఆరో రౌండ్ గేమ్‌ను అర్జున్ 34 ఎత్తుల్లో 'డ్రా'గా ముగించాడు.ఈ టోర్నీలో రెండు గేముల్లో గెలిచి, మూడు గేమ్‌లను 'డ్రా' చేసుకొని, మరో గేమ్‌లో ఓడిన అర్జున్ 3.5 పాయింట్లతో 18వ ర్యాంక్‌లో ఉన్నాడు. భారత్‌కే చెందిన గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద, నిహాల్ సరీన్, ఆర్యన్ చోప్రా నాలుగు పాయింట్లతో ఉమ్మడిగా రెండో ర్యాంక్‌లో ఉన్నారు.మాజీ టాప్ ర్యాంక్ జోడీకి సాకేత్-యూకీ షాక్‌రిస్: లియోన్-250 ఏటీపీ టెన్నిస్‌బాంబ్రీ (భారత్) జోడీ సంచలన విజయంతో శుభారంభం చేసింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో సాకేత్-యూకీ ద్వయం 7-6 (7/4), 3-6, 10-8తో 'సూపర్ టైబ్రేక్'లో ప్రపంచ మాజీ నంబర్‌వన్ జోడీ సెబాస్టియన్ కబాల్-రాబర్ట్ ఫరా (కొలంబియా) జోడీపై గెలిచి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది.గంటా 53 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో సాకేత్, యూకీ రెండు ఏస్‌లు సంధించి, ఆరు డబుల్ ఫాల్ట్‌లు చేశారు.

# ఆర్సీబీ వైఫల్యాలకు కారణం ఎవరంటారు..?

మే 21న జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ చేతిలో ఓటమితో ఐపీఎల్ 2023లో ఆర్సీబీ ప్రస్థానం ముగిసింది. దీంతో వరుసగా ఆ జట్టు 16వ ఎడిషన్‌లోనూ రిక్త హస్తాలతోనే లీగ్ నుంచి నిష్క్రమించింది.ప్రతి ఏడాది ఈ సారి కప్ మాదే అంటూ ఊదరగొట్టే ఆర్సీబీ.. ఈ ఏడాది కనీసం ప్లే ఆఫ్స్‌కు కూడా చేరకుండానే నిరాశగా లీగ్ నుంచి వైదొలిగింది. గత సీజన్లతో పోలిస్తే ఈ సీజన్‌లో ఆర్సీబీ పరిస్థితి మరింత దారుణంగా ఉన్నప్పటికీ.. డుప్లెసిస్ (14 మ్యాచ్‌ల్లో 730 పరుగులు), కోహ్లి (14 మ్యాచ్‌ల్లో 639 పరుగులు)లు జాకీలు వేసి పైకి లేపడంతో గ్రూప్ స్టేజ్ ఆఖరి మ్యాచ్ వరకు నెట్టుకొచ్చింది.డుప్లెసిస్, కోహ్లిల తర్వాత అడపాదడపా మ్యాక్స్‌వెల్ (14 మ్యాచ్‌ల్లో 400 పరుగులు), సిరాజ్ (14 మ్యాచ్‌ల్లో 19 వికెట్లు) రాణించడంతో ఆర్సీబీ 14 మ్యాచ్‌ల్లో కనీసం 7 మ్యాచ్‌ల్లోనైనా గెలవగలిగింది. వాస్తవానికి పైన పేర్కొన్న నలుగురి ప్రదర్శనలతో పాటు మిగతా జట్టు సభ్యులు నామమాత్రంగా రాణించినా ఆర్సీబీ 14 మ్యాచ్‌ల్లో కనీసం 9 మ్యాచ్‌ల్లోనైనా గెలవగలిగేదే. అయితే ఆ నలుగురు మినహాయించి ఒక్కరు కూడా కనీస ప్రదర్శన చేయకపోవడంతో ఆ జట్టుకు ఈ దుస్థితి దాపురించింది.బౌలింగ్‌లో కర్ణ్ శర్మ (9 వికెట్లు), హసరంగ (9 వికెట్లు), వేన్ పార్నెల్ (9 వికెట్లు), విజయ్‌కుమార్ వైశాఖ్ (9 వికెట్లు) కాస్త పర్వాలేదనిపించినప్పటికీ, వారి నుంచి ఈ ప్రదర్శనలు సరిపోలేదు. వీరు ఏదో టెయిలెండర్ల వికెట్లు సాధించారే తప్పించి, పరుగులను నియంత్రించలేకపోయారు. పలు మ్యాచ్‌ల్లో ఆర్సీబీ 200కు పైగా పరుగులు సాధించినప్పటికీ, ఆ స్కోర్లను డిఫెండ్ చేసుకోలేక చతికిలపడింది.ఆర్సీబీ బౌలింగ్ విభాగంలో దారుణంగా విఫలమైన వారిలో ఆల్‌రౌండర్ అని చెప్పుకునే షాబాజ్ అహ్మద్ (10 మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్, 42 పరుగులు), హర్షల్ పటేల్ (8 వికెట్లు) ముఖ్యులు.




# మరో గ్లోబల్ వేడుకలో మెగా గ్లోబల్ స్టార్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. కెరియర్ గ్రాఫ్ అంతా ఆర్ఆర్ఆర్ సినిమాతో మారిపోయింది. ఆర్ఆర్ఆర్ సినిమాకు ముందు రీజనల్ హీరోగా ఉన్న ఆయన ఈ చిత్రం తర్వాత గ్లోబల్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తనకంటూ స్పెషల్ ఐడెంటిటీని క్రియేట్ చేసుకున్న చెర్రీ.. శ్రీనగర్ కు వెళ్లాడు. జమ్మూ కశ్మీర్ లోని శ్రీనగర్ లో జరుగుతున్న జీ20 సమ్మిట్ కోసమే అక్కడకు వెళ్లాడు. 2019 ఆగస్టులో సెంట్రల్ గవర్నమెంట్ జమ్ము కశ్మీర్ కు స్పెషల్ స్టేటస్ ని క్యాన్సిల్ చేసింది. ఇది జరిగిన తర్వాత జమ్మూ కశ్మీర్ ప్రాంతంలో ఒక అంతర్జాతీయ కార్యక్రమం జరగడం ఇదే మొదటి సారి. అయితే జీ20 సభ్య దేశాల నుంచి 60 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతూ ఉండడంతో ప్రభుత్వం ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ సమావేశంలో కాశ్మీర్ ను ఫిలిం టూరిజంకు డెస్టినేషన్ గా ప్రమోట్ చేయనున్నారు. ఇతర దేశ ప్రతినిఘులను జమ్మూ కశ్మీర్ లో రామ్ చరణ్ సినిమా షూటింగ్స్ ప్రమోట్ చేయనున్నారు. ఈ ప్రెస్టీజియస్ ఛాన్స్ చరణ్ కు రావడంతో మెగా ఫ్యాన్స్ అంతా ఖుషీగా ఉన్నాడు. మా హీరో గ్లోబల్ స్టార్ గా మారిపోయాడు.. రేంజ్ పెరిగిపోయిందంటూ కామెంట్లు చేస్తున్నారు. రామ్ చరణ్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ శంకర్ తో కలిసి గేమ్ చేంజర్ సినిమా చేస్తున్నాడు. దిల్ రాజు ప్రొడ్యూస్ చేస్తున్న ఈ సినిమా శంకర్ స్టైల్ లో మెసేజ్ ఓరియెంటెడ్ కమర్షియల్ డ్రామాగా రూపొందుతుంది. కియారా అద్వాణీ హీరోయిన్ గా నటిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ అయిపోగానే చరణ్ బుచ్చిబాబుతో కలిసి సినిమా చేయనున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. ఆర్సీ 16 అనే వర్కింగ్ టైటిల్ తో అనౌన్స్ అయిన ఈ చిత్రం రెహ్మాన్ ని రంగంలోకి దించే పనిలో ఉన్నారు ప్రొడ్యూసర్స్. అయితే ఈ సినిమా రెజ్లర్ కోడి రామ్మూర్తి నాయుడి బయోపిక్ గా సమాచారం. ఇందులో చెర్రీ ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడతారని తెలుస్తోంది. చూడాలి మరి ఈ సినిమాలు ప్రేక్షకులను ఏ రేంజ్ లో ఆకట్టుకుంటాయో.

# మేమ్ ఫేమస్ సెన్సార్ రిపోర్ట్.. రన్ టైమ్ లాక్!



రైటర్ పద్మభూషణ్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్ చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిపి చేస్తున్న విలేజ్ ఫన్ డ్రామా సినిమా మేం ఫేమస్. సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తూనే దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రం కూడా ఇదే కావడం గమనార్హం. మణి ఏగుర్ల మౌర్య చౌదరి సార్య సిరి రాసి ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనురాగ్ రెడ్డి శరత్ చంద్రు మనోహరన్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. తాజాగా ఓ లేటెస్ట్ అప్ డేట్ వెలుగులోకి వచ్చింది. అదేంటంటే.. పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేసుకున్న ఈ సినిమా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేశారు. సినిమా రన్ టైమ్ ను 2.29.59కు లాక్ చేశారు. ఇందులో టైటిల్ క్రెడిట్లు మరియు వాణిజ్య ప్రకటనలు కూడా ఉన్నాయి. ఈ చిత్రం యూత్ఫుల్ ఎంటర్టైనర్గా అద్భుతమైన వినోదంతో సాగుతుందని ప్రచార చిత్రాలు చూస్తుంటేనే అర్థం అవుతుంది. సుమంత్ ప్రభాస్ ఈ సినిమాలో అద్భుతమైన భావోద్వేగాలతో పాటు కామెడీని కూడా చూపించారని అర్థం అవుతోంది. అలాగే శ్యామ్ దూపాటి సినిమాటోగ్రఫీ సినిమాకు ప్లస్సుగా నిలవబోతున్నట్లు కూడా తెలుస్తోంది. ఇదొక్కటే కాదండోయ్.. రైటర్ పద్మభూషణ్ చిత్రానికి బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందించిన కల్యాణ్ నాయక్.. మ్యూజికల్ ఎంటర్ టైనర్ మేమ్ ఫేమస్ కోసం తొమ్మిది పాటలను కంపోజ్ చేశారు. ఆస్కార్ వేదికపై అవార్డులు అందుకున్న కాలభైరవ రాహుల్ సిప్లిగంజ్ ఈ సినిమాలో చెరొక పాటను పాడారు. ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కచ్చితంగా ఇస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ముఖ్యంగా బండ నర్సంపల్లిలో పాత్రలతో తిరుగుతున్న అనుభూతిని వస్తుందని అంటున్నారు. మే 26వ తేదీన ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ఈ మధ్య కాలంలో మంచి యూత్ ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ ఏదీ రాలేదు కాబట్టి ఈ సినిమా కచ్చితంగా సూపర్ డూపర్ హిట్టు కొడుతుందని అంతా భావిస్తున్నారు. జాతి రత్నాలు లాగా ఈ చిన్న సినిమా పెద్ద హిట్టుగా మారుతుందని అనుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరగనుందో.

# బాలయ్య పాన్ ఇండియా మల్టీస్టారర్ ఇంట్రెస్టింగ్ అప్డేట్



నందమూరి బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ మరియు వీర సింహారెడ్డి సినిమాలతో సక్సెస్ లను దక్కించుకున్నాడు. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్న సినిమాతో బాలయ్య హ్యాట్రిక్ ను దక్కించుకోవడం ఖాయం అంటూ అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. ఇక బాలయ్య తదుపరి సినిమాను బోయపాటి శ్రీను దర్శకత్వంలో చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో వైపు ఒక భారీ పాన్ ఇండియా మల్టీస్టారర్ సినిమాను కూడా బాలయ్య చేయబోతున్నాడు. ఇటీవలే కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ బాలకృష్ణ తో తాను కలిసి నటించబోతున్నట్లు ప్రకటించిన విషయం తెల్సిందే. బాలకృష్ణ చేయబోతున్న ఆ భారీ చిత్రం రెండు భాగాలుగా రాబోతుందట. మొదటి భాగంలో బాలకృష్ణ తో పాటు సూపర్ స్టార్ రజినీకాంత్ కనిపించబోతున్నాడని... రెండవ పార్ట్ లో బాలకృష్ణ తో పాటు కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కనిపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. రెండు పార్ట్ ల యొక్క షూటింగ్ ను ఒకే సారి పూర్తి చేసి ఆరు నెలల గ్యాప్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఈ భారీ మల్టీ స్టారర్ సినిమాకు గాను కన్నడ ప్రముఖ ఫిల్మ్ మేకర్ దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ భారీ పాన్ ఇండియా మూవీని శివ రాజ్ కుమార్ నిర్మించబోతున్నాడు. బాలకృష్ణ మరియు శివ రాజ్ కుమార్ కి ఉన్న సన్నిహిత సంబంధం నేపథ్యంలో ఈ సినిమా కార్యరూపం దాల్చడం పెద్ద కష్టం కాదనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. రికార్డ్ స్థాయి బడ్జెట్ తో ఒక విభిన్నమైన మల్టీ స్టారర్ గా ఈ సినిమాను రూపొందబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# బిచ్చగాడు 3.. రిలీజ్ అప్పుడే

ఈ మధ్య కాలంలో సౌతిండియా మొత్తంగా బాగా వినిపిస్తోన్న సినిమా పేర్లలో 'బిచ్చగాడు 2' ఒకటి. అంతలా ఈ మూవీ అటు తమిళ ఇండస్ట్రీతో పాటు ఇటు తెలుగు పరిశ్రమలోనూ ప్రభావాన్ని చూపిస్తోంది. గతంలో వచ్చిన 'బిచ్చగాడు' చిత్రానికి సీక్వెల్గా రూపొందిన ఈ సినిమా.. విడుదలకు ముందే భారీ స్థాయిలో అంచనాలను ఏర్పరచుకుని ఎంతో గ్రాండ్గా రిలీజ్ అయింది. విజయ్ ఆంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన 'బిచ్చగాడు 2' మూవీ టాక్తో సంబంధం లేకుండా ప్రేక్షకుల నుంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. ఫలితంగా తెలుగు తమిళంలోనూ భారీ వసూళ్లను రాబడుతోంది. ఇలా మూడు రోజుల్లోనే ఈ చిత్రం బ్రేక్ ఈవెన్ టార్గెట్కు చేరువగా వచ్చింది. తద్వారా పెద్ద విజయాన్ని నమోదు చేసుకునే దిశగా దూసుకుపోతోంది. మొదటి భాగం మాదిరిగానే 'బిచ్చగాడు 2' కూడా విజయం దిశగా సాగుతోన్న నేపథ్యంలో.. ఈ మూవీకి కొనసాగింపుగా మరో చిత్రం కూడా రాబోతుందని రెండు మూడు రోజులుగా ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగానే తాజాగా దీనిపై చిత్ర హీరో డైరెక్టర్ విజయ్ ఆంటోనీ స్పందించారు. ఆయన 'బిచ్చగాడు 3' కూడా రాబోతుందని స్పష్టం చేసి సర్ప్రైజ్ చేశాడు. తాజా ఇంటర్వ్యూలో 'బిచ్చగాడు 3'పై విజయ్ ఆంటోనీ క్లారిటీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్టు గురించి మరిన్ని వివరాలు కూడా బయటకు వచ్చాయి. దీని ప్రకారం.. ఈ సినిమా త్వరలోనే ప్రారంభం కాబోతుందట. ఇది 'బిచ్చగాడు' ఫ్రాంచైజీ మాదిరి స్టోరీతోనే తెరకెక్కబోతుందని తెలిసింది. ఇక దీన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చిత్ర యూనిట్ ప్లాన్లు చేస్తుందని టాక్. కోలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం.. 'బిచ్చగాడు 3' మూవీకి కూడా విజయ్ ఆంటోనీ దర్శకత్వం వహించడంతో పాటు నిర్మాతగా మ్యూజిక్ డైరెక్టర్గా హీరోగా వ్యవహరించబోతున్నారు. ఇక ఈ చిత్రాన్ని 2025లో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.



# టాలీవుడ్ కు రాబోతున్న కేరళ జల ప్రళయం..!

ఈ ఏడాది మలయాళంలో వచ్చి బాక్సాఫీసును షేక్ చేసిన "2018" సినిమా హైయెస్ట్ గ్రాసింగ్ సినిమాగా నిలిచింది. కేవలం 13 రోజుల్లోనే 115 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టి రికార్డు క్రియేట్ చేసింది. అయితే ఇదే సినిమాను తెలుగులోనూ విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేసింది. మే 26వ తేదీన టాలీవుడ్ లో 2018 అనే పేరుతో ఈ చిత్రం ప్రభంజనం సృష్టించబోతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను ఈరోజు విడుదల చేసిందీ చిత్రబృందం. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇడుక్కి డ్యామ్ ఓపెన్ చేయడంతో వరదల కారణంగా కొందరి జీవితాలు ఎలా అతలాకుతలం అయ్యాయనే పాయింట్ తో ఈ చిత్రం ట్రైలర్ ఆసక్తికరంగా మారింది. ఇందులో మిలట్రీ నుంచి భయంతో బయటకు వచ్చిన వ్యక్తిగా టోవినో థామస్ కనిపిస్తున్నాడు. తన భార్యతో సమస్యలు ఉన్న వ్యక్తిగా వినీత్ శ్రీనివాసన్ నటించగా.. అపర్ణ బాల మురళి కూడా నటించబోతున్నారు. ఆసిఫ్ అలీ లాల్ తన్వి రాయ్ ప్రధాన పాత్రల్లో నటించారు. వరద ముప్పు నుంచి ప్రాణాలతో కొందరు ఎలాంటి పోరాటం సాగించారు వరదల కారణంంగా తాగడానికి నీరు




కూడా లేకుండా ఎలాంటి ఇబ్బందులు పడ్డారన్నది ట్రైలర్ లో ఎమోషనల్ గా చూపించారు. వరదల కారణంగా ఇళ్లు మొత్తం కొట్టుకుపోయి కేవలం శిథిలాలు మాత్రమే మిగిలే సీన్ తో ట్రైలర్ ను ముగించారు. రోజూ చూసే సముద్రపు నీళ్ల కంటే ఇదేమీ ప్రమాదకరం కాదయ్యా అంటూ చెప్పే డైలాగ్ ఆసక్తిని పెంచుతోంది. భయం హ్యూమానిటీ హోప్ ఇన్స్పిరేషన్.. ఇలా అన్ని ఎమోషన్లను ఈ సినిమాలో చూడవచ్చు. అలాగే ట్రైలర్ లో కూడా ఇందుకు సంబంధించిన అన్ని భావాలు కనిపించాయి. ట్రైలర్ తోనే సినిమా భారీ అంచనాలను క్రియేట్ చేస్తోందీ చిత్రం. తెలుగుతో పాటు తమిళ భాషలో ఈ సినిమా శుక్రవారం విడుదల కాబోతుంది. అలాగే హిందీ కన్నడ భాషల్లో కూడా ఈ చిత్రాన్ని రిలీజ్ చేసందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మరి ఆ భాషల్లో ఎప్పుడు రిలీజ్ అవుతుందనేది ఇంకా తెలియాల్సి ఉంది.

# రాజమౌళి నెక్స్ట్.. బాలీవుడ్ హీరోతోనా..?

దర్శకధీరుడు రాజమౌళి గురించి ఆయన క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. స్క్రీన్ రైటర్ గా డైరెక్టర్ గానే కాకుండా ప్రొడ్యూసర్ గా కూడా పలు చిత్రాలను నిర్మించి అనేక హిట్లు కొట్టారు. 2001లో స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాతో డైరెక్టర్ గా కెరియర్ ప్రారంభించిన ఆయన.. అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు. ముఖ్యంగా ఆయన చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్లుగానే నిలిచాయి. ఈగ బాహుబలి బాహుబలి-2 ఆర్ఆర్ఆర్ వంటి సినిమాలను తెరకెక్కించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా మంది హీరోహీరోయిన్లు.. ఆయన సినిమాలో ఛాన్స్ వస్తే బాగుండని కోరుకుంటారు. స్టార్ హీరోలు సైతం ఆయన కోసం వేచి చూస్తుంటారు. అయితే ఆర్ఆర్ఆర్ చిత్రం తర్వాత రాజమౌళి సూపర్ స్టార్ మహేశ్ బాబుతో ఓ సినిమా చేసేందుకు సిద్ధమయ్యారు. మహేశ్ బాబు ఎస్ఎస్ఎంబీ28 చిత్రంలో ప్రస్తుతం బిజీగా ఉండగా.. అది అయిపోగానే జక్కన్న చేసే సినిమాలో నటిస్తారు. అయితే రాజమౌళి ఈ సినిమా స్క్రిప్టుపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేసుకుంటున్నారు. మహేశ్ బాబు వచ్చే సరికి స్క్రిప్టు పనులన్నీ పూర్తి చేసుకుంటారు. ఈక్రమంలోనే జక్కన్నకు సంబంధించిన ఓ లేటెస్ట్ న్యూస్ నెట్టింట వైరల్ గా మారింది. అయితే ఇందులో నిజం ఎంత ఉందనేది మాత్రం ఎరికీ తెలియదు. ప్రస్తుతం డైరెక్టర్ రాజమౌళి.. మహేష్ బాబుతో తప్పితే.. ఆ తరువాత ఎవరితో చేయాలి అనే దాని గురించి పెద్దగా ఆలోచించడం లేదు. బాలీవుడ్ స్టార్స్ రేడిగానే ఉన్నా కూడా రాజమౌళి ఇప్పుడు మాత్రం టాలీవుడ్ స్టార్స్ తోనే బిగ్ మూవీస్ చేసే అవకాశం ఉంది. అవసరం అనిపిస్తే తప్ప బాలీవుడ్ నటులను తెలుగు సినిమాల్లో గెస్ట్ రోల్స్ లో వాడుకునే ఛాన్స్ ఉండదు.

# జర్నలిస్టుల పై దాడి చేసిన అవినాష్ రెడ్డి అనుచరులపై హత్య యత్నం కేసు పెట్టాలి.



కర్నూల్ ప్రతినిధి మే 23 విభారేన్యూస్.గత రెండు రోజుల క్రితం విశ్వభారతి హాస్పిటల్ లో కడప ఎంపీ అవినాష్ రెడ్డి ని సీబీఐ అధికారులు అరెస్ట్ చేస్తారన్న సమాచారం తో అక్కడకు వెళ్లిన మీడియా ప్రతినిధుల పై అవినాష్ రెడ్డి అనుచరులు కొట్టి గాయపరిచారు.దానికి నిరసనగా ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చింది.అందులో భాగంగా కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బసప్ప,నగర అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షత న ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కు సీపీఐ జిల్లా నాయకులు జగన్నాథం,రామకృష్ణ రెడ్జ్,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి నారాయణ,టిపిడి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా,జనసేన రాష్ట్ర నాయకులు చింత సురేష్ బాబు,బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మల్లికార్జున లు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కె.వి నారాయణ మాట్లాడుతూ వార్త కవరేజ్ కోసం వెళ్లిన ఆర్ టివి ఆంధ్రజ్యోతి, హెచ్ ఎం టివి మీడియా ప్రతినిధుల పై దాడులు చేయడం చాలా హేయమైన చర్య అన్నారు.సీపీఎం పార్టీ గా జర్నలిస్ట్ లకు

**టిడిపి,సీపీఎం,సీపీఐ, జనసేన,కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల డిమాండ్.**

**ఏపీడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.ఆడిషినల్ ఎస్పీ కి వినతి.**

ప్రతి పోరాటంలో సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.సీపీఐ జిల్లా నాయకులు జగన్నాథం మాట్లాడుతూ రక్షణ లేకుండా రాక్షస పాలనలో ఉన్నామా ప్రజల మధ్య ఉన్నామా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మీడియా పై దాడిని సీపీఐ గా ఖండిస్తున్నామన్నారు.టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి మాట్లాడుతూ ఇంతటి అరచకపాలన ఎక్కడ చూడలేదు మీడియాకు కూడా స్వేచ్ఛ లేకుండా దాడులు తెగిస్తున్నారు.ప్రశాంతంగా ఉండే కర్నూలు ను టెన్షన్ వాతావరణం ను సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.మీడియా వారిని దాడి చేసిన వారిని అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తాలు మాట్లాడుతూ తీవ్రవాదులు ఉగ్రవాదులు ఉండే చోట ఉన్నామా అనే అనుమానం వ్యక్తమవుతుంది. వైసిపి పాలనలో ప్రజలకు, పార్టీలకు, మీడియాకు కూడా కనీస స్వేచ్ఛ లేకుండా అరాచక పాలన చేస్తున్నారన్నారు.జనసేన రాష్ట్ర నాయకులు చింత సురేష్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లపై దాడిని రాష్ట్ర పార్టీ తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్ట్ లకు ఎప్పుడు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ జిల్లా కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ జర్నలిస్ట్ లపై దాడి చేసినవారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ ఎస్ జర్నలిస్టుల కు అండగా ఉంటుందన్నారు.ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,నగర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, సీనియర్ జర్నలిస్ట్ పానుగంటి చంద్రయ్య, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ఎం.యూ.వినయ్ కుమార్



మాట్లాడుతూ జర్నలిస్టుల పై దాడి చేసిన వారిపై హత్య యత్నం కేసులు నమోదు చేసి చట్టరీత్య కేసులు నమోదు చేయాలి.జర్నలిస్టుల పై దాడులు జరిగిన దానిపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేపట్టాలి.దాడి చేసి గాయపడిన జర్నలిస్ట్ లకు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే చర్యలు తీసుకోకుంటే దశల వారిగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి వినతిని అందించారు.తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆడిషినల్ ఎస్పి ప్రసాద్ కు వినతిని అందించారు. ఆడిషినల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ డిఎస్పీ స్థాయి అధికారి ఎసై లను మహిళ పోలీస్ లను ఏర్పాటు చేసి విచారణకు అదేశించేలా ఎస్పి కి విన్నవించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి నజీర్ బాషా,ఉపాధ్యక్షులు విద్య సాగర్,సహాయ కార్యదర్శి సునీల్ కుమార్,నాయకులు వెంకటేష్,నాగేంద్రుడు,మోహన్ ,గోపి,మెట్రో టివి స్టాఫర్ మధు,నాగేష్,కిషోర్ కుమార్ రెడ్డి,ఎఐవైఎఫ్ ,జనసేన ,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన చలువ పందిరిని సరి చేయండి



నంద్యాల మా ప్రతినిధి మే 23 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో స్థానిక శ్రీనివాస సెంటర్ లోవేసవి కాలంలో వేసినటువంటి చలువ పందిరి చిరిగిపోయి వేలాడుతూప్రమాద స్థాయిలో ఉందని. వెంటనే మున్సిపల్ అధికారులు చిరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న వేసవి చలువ పందిరిని సరిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.. వాహనదారులు నిత్యం ఈ రోడ్డు వెంటనే తిరుగుతుంటారు కాబట్టి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే ఆ చలువ పందిరిని సరిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నారు.

## కుక్కలు బాబోయ్ కుక్కలు..

**ఎమ్మిగనూరులో కరిచే కుక్కలు అనేకం**

**అధికారులు స్పందించాలని ప్రజల వేడుకోలు**




ఎమ్మిగనూరు మే 23 విభారె న్యూస్.పట్టణంలో ప్రజలను బెంబేలిస్తున్న వీధి కుక్కలు పగలు రాత్రి తేడా లేకుండా వీధిలంట ఆడుకునే పిల్లలను వెంబడించి మరి కరుస్తున్నాయి. కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. రాత్రి సమయంలో పట్టణములోని పలు కాలనీలు ముగతిపేట, హెచ్.బి.ఎస్ కాలనీ, సంజీవ్ నగర్ కాలనీ, గీతానగర్, ఎన్టీఆర్ కాలనీ, వీవర్స్ కాలనీ, లక్ష్మీపేట, ఎంబి చర్చ్, అటకారి వీధి, మైనారిటీ కాలనీ, శివ సర్కిల్ తదితర అన్ని ప్రధాన వీధులలో వాటి సంచారం ఎక్కువైంది. రాత్రి సమయంలో కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఇంటికి వెళ్లే వారిని బైకు వెనక వెంబడించి మరి కరుస్తున్నాయి. కొన్ని నెలలుగా వీటి బెడద ఎక్కువైంది. వాటి బెడద లేకుండాచేయాలని ప్రజలు కోరుతున్నారు. దయచేసి మున్సిపాలిటీ వారు తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ప్రత్యేకంగా కోరుతున్నారు.

## రాహుల్ ట్రక్కు ప్రయాణం

**సమస్యలు తెలుసుకునేందుకే అన్న కాంగ్రెస్**

న్యూఢిల్లీ,మే23: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాజాగా ఓ భారీ ట్రక్కులో ప్రయాణించారు. ఢిల్లీ నుంచి చండీగఢ్ బయలుదేరిన ఆయన.. సోమవారం రాత్రి హరియాణా లోని అంబాలా నుంచి చండీగఢ్ వరకు ట్రక్కులో ప్రయాణం చేశారు. ఈ రాత్రిపూట ప్రయాణ సమయంలో భారీ వాహనాల డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు రాహుల్ ఇలా ట్రక్కులో ప్రయాణం చేసినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. కాగా, అధికారిక కార్యక్రమాలు లేనందున, రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ఉన్న సిమ్లాకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

## ఆత్మకూరు సబ్ డివిజన్ వర్చువల్ విదానం ద్వారా నేర సమిక్షా సమావేశం ......




నంద్యాల మా ప్రతినిధి మే 23 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జూమ్ మీటింగ్ ద్వారా ఆత్మకూరు సబ్ డివిజన్ కు సంబందించి నేర సమిక్ష సమావేశం నిర్వహించారు.? ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.? శ్రీశైలం ,సుండిపెంట పోలీసు స్టేషన్ కు సంబందించి ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు.క్రైమ్ టీమ్ ను ఏర్పాటు చేసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని అఅ కేమరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.? పోలీస్ స్టేషన్ల వారీగా యు.ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు.హత్యలు, హత్యాయత్నాలు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీ ఆర్ పీ సీ , తదితర కేసులను సమిక్ష చేశారు. ఈ మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు.? నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సీసీ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ? ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు.? హత్య కేసుల, పీ ఓ సీ కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ? ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ

**నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి.**

కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అలాగే లారీ అసోసియేషన్ వారితో మాట్లాడి కంటేనర్ భారీ వాహనాలకు అఅ కెమరాలు ఎర్పటు చేసుకోవాలని వివరించి అవగాహన కల్పించాలని మరియు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి.? లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు? చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై ఔఅఖూ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి ఔఅఖూ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలి. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను మరియు యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమం నందు జిల్లా ఎస్పీ గారితో పాటు సీఐ దస్తగిరిబాబు ,డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సీఐ జయరాములు , ఎస్సై లు అశోక్ ,రమేశ్ బాబు పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో ప్రభుత్వం విఫలం

**విపక్షాలపై దౌర్జన్యమే ప్రభుత్వ లక్ష్యం**

**వచ్చేది టిడిపి ప్రభుత్వమే అన్న సునీత**

అనంతపురం,మే23 : తల్లికి,చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు న్యాయం చేస్తారంటే నమ్మలేమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పరిటాల సునీత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. వైకాపా పాలనలో అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. సమస్యలను పరిష్కరించకుండా వేధించడమే లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. మంగళవారం ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ సొంత చెల్లికి న్యాయం చేయలేని సీఎం ఉంటే ఎంత..? లేకపోతే ఎంత..? అని అన్నారు. సొంత చిన్నాన్నను హత్య చేసిన ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు అంతమంది పోలీసులు అవసరమా? అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో సీబీఐకి సహకరించకుండా పోలీసులు డ్రామాలు నడుపుతున్నారని దుయ్యబట్టారు. టీడీపీ నేతలను మాత్రం అర్ధరాత్రి, తెల్లవారుజామున ఇళ్లల్లో దూరి అరెస్టులు చేస్తారు కదా అని అన్నారు. వారికి ఒక న్యాయం.. అవినాష్ రెడ్డికి ఇంకో న్యాయం ఉంటుందా? అని నిలదీశారు. ఒక ఆడబిడ్డ సునీత.. తన తండ్రిని చంపిన వారిని చూపించినా శిక్షించలేకపోతున్నారని పరిటాల సునీత మండిపడ్డారు. జగన్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ఏ వర్గం కూడా సంతోషంగగా లేరని అన్నారు.

## శ్రీ కోట ఆంజనేయ స్వామి దేవాలయంలో 2వ రోజు ప్రధాన దేవత ఆవాహిత దేవత హోమములు.



ఎమ్మిగనూరు మే 23 విభారె న్యూస్.శ్రీ కోట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ సంప్రోక్షణ, ధ్వజస్తంభ ఉపరి పీఠ కలశ స్థాపన పూజా కార్యక్రమాలలో భాగంగా 2వ రోజు మంగళవారం జ్యేష్ట శుద్ధ చవితి ఉదయం గం.8.00 కు ప్రాతః కాల పూజ, ప్రధాన దేవత ఆవాహిత హోమములు, పంచామృతాభిషేకము, జపములు, పారాయణం, మంత్ర పుష్ప మహానీరాజనం, తీర్థ ప్రసాదములు వినియోగములు జరిగినవి. సాయంకాలం గం.5.00 కు ప్రదోష పూజ, అధివాస హోమములు, ప్రసాదన్యాస హోమము, రక్ష హోమము,ధాన్యాధివాసము, శహ్యాధివాసము, మహానీరాజనము, మంత్రపుష్ప స్వస్తి, తీర్థ ప్రసాద వినియోగములు జరిగినవి. పై పూజా కార్యక్రమాలు అన్నియు పౌరోహితుల భక్తి పారవశ్యంతో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ విజయభాస్కర శాస్త్రి ఆధ్వర్యంలో, బి. లక్ష్మీనరసింహ శాస్త్రి,బి.వి. రంగశాస్త్రి,బి. నటరాజ శాస్త్రి,బి. విష్ణువర్ధన శాస్త్రి, శ్రీధర స్వామి వారి బృందం చే వేద బ్రాహ్మణ జపత్వమున పూజా కార్యక్రమాలు నిర్వహించారు.2వ రోజు జరిగిన పూజ, హోమమునకు పలువురు దంపతులు కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విరివిగా పూజా కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు అయినారు.

## సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో ఉచిత మోకాలు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స సేవలు

నంద్యాల మా ప్రతినిధి మే 23 విభారె న్యూస్ :-నంద్యాల పట్టణం ప్రతాప్ థియేటర్ ఎదురుగా గల సెవెన్ హిల్స్ హాస్పిటల్ నందు మోకాలు కీలు శస్త్ర చికిత్స ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ మారుతి కుమార్ తెలిపారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ ఎముకల వ్యాధి నిపుణులు డాక్టర్ క్రాంతి కిరణ్, హాస్పటల్ పార్ట్నర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతికుమార్ మాట్లాడుతూ కాత్యాయిని మెడికల్స్ సేవా సమితి ఆధ్వర్యంలో వారి సహకారంతో సెవెన్ హిల్స్ హాస్పిటల్ నందు మోకాలు ఆపరేషన్ చేయించుకున్న వారికి ఆపరేషన్ ఉచితంగా నిర్వహించడంతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేషెంట్ కేవలం ఇన్స్ట్రుమెంట్ మాత్రమే ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందన్నారు. డాక్టర్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ సెవిల్స్ హాస్పిటల్ నందు ఎముకల వ్యాధులకు సంబంధించి ఎలాంటి ఆపరేషన్లనైనా చికిత్సలైనా చేయడం జరుగుతుందని తెలిపారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190